నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించాలి

కలెక్టర్ సి. నారాయణరెడ్డి



నవతెలంగాణ-హాలియా

ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కోరారు. సోమవారం ఆయన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి హాలియా 14వ మైలు రాయి వద్ద గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిమజ్జనం సందర్భంగా తొక్కిసలాట లేకుండా, నీళ్లలో ప్రమాదం జరగకుండా అధికారులు ఏర్పాటు చేసిన దగ్గర్నే విగ్రహాలు నిమజ్జనం చేసేలా చూడాలని, ఇతరులను నీటిలోకి దింపవద్దని సూచించారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా ముందు జాగ్రత్త తీసుకోవాలన్నారు. వారి వెంట తహసిల్దార్ జయ శ్రీ ఉన్నారు.

నవతెలంగాణ

నల్లగొండ

1

మంగళవారం సెప్టెంబర్ 17 , 2024 www.navatelangana.com

వినాయక నిమజ్జనాలను జాగ్రత్తగా నిర్వహించాలి

నవతెలంగాణ -పెద్దవూర



వినాయక నిమంజనం జాగ్రత్తగా నిర్వహించాలని ఎంపీడీఓ ఉమారాణి అన్నారు. సోమవారం మండలం లోని సమ్మక్క సారక్క పుష్కర ఘాట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు.అధిక సంఖ్యలో విగ్రహాలు వచ్చే అవకాశం ఉందనిఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రత్యేక ఏర్పాట్లపై పోలీస్ యంత్రాగానికి పలు సలహాలు, సూచనలు చేశారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, ప్రమాదాలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ వీరబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



పోరాటాల ఖిల్లా..
ఉమ్మడి నల్లగొండ జిల్లా

- ఉద్యమాలు నేర్పిన గడ్డ
- ఉమ్మడి జిల్లాలో 12 మందికి ఉరిశిక్ష...
- తెలంగాణ సాయుధ పోరాటానికి 76 ఏండ్లు
- నేడు తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవం



నవతెలంగాణ-మిర్యాలగూడ

భూమి కోసం, భుక్తి కోసం, అణగారిన ప్రజల వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం ప్రభుత్వానికి ఎదురొడ్డి పోరు నడిపిన యోధుల త్యాగ ఫలితమే నేటి స్వేచ్ఛా వాయువులు పీల్చడానికి నాందిగా తెలంగాణ నిలిచింది. తమ రక్తాన్ని ఛిందించి ప్రజలను చైతన్యవంతం చేయడంలో ఆంధ్ర మహాసభ మొదలుకొని కమ్యూనిస్టు పార్టీ వరకు ప్రధాన భూమిక పోషించింది. 1947 ఆగస్టు 15 నాటికి భారతదేశం బ్రిటిష్ బంధనాల నుంచి విముక్తి అయినప్పటికీ, ఆనాటికి తెలంగాణప్రాంతం ప్రత్యేక రాజ్యంగానే కొనసాగింది. అప్పటికీ 225 సంవత్సరాల నుంచి స్వతంత్ర రాజ్యంగా కొనసాగుతున్న హైదరాబాద్ సంస్థానంలో ఫ్యూడల్ భూస్వామ్య వ్యవస్థ కొనసాగింది. ఆనాడు శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం నుంచి వర్తక సంఘాలు, గ్రంథాలయోద్యమం, ఆంధ్రజన సంఘం, ఆంధ్ర మహాసభలను మొదలుకొని తెలంగాణ ప్రజలు చైతన్యవంతమై 1940 జూన్ 4న ఒక పోరాట రూపం తీసుకుంది. అప్పటి నల్లగొండ జిల్లా కడివెండి గ్రామంలో ప్రభుత్వ నిర్బంధ లేవి వసూళ్లకు వ్యతిరేకంగా సాగిన ఊరేగింపు మీద విసునూరు దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి గుండాలు సంఘం కార్యకర్త దొడ్డి కొమురయ్యను పొట్టన పెట్టుకున్నాయి. ఆనాటి నుంచి మొదలుకొని 1951 అక్టోబర్ 20 అధికారికంగా పోరాట విరమణ జరిగే వరకు ఎందరో తెలంగాణ పోరు బిడ్డలు తమ ప్రాణాలను బలిదానం చేశారు. 1948 సెప్టెంబర్‌లో జనరల్ జెఎన్.చౌదరి ఆధ్వర్యంలో ఆపరేషన్ పోలో పేరుమీద భారత సైన్యం హైదరాబాద్‌సంస్థానాన్ని ముట్టడించడం జరిగింది. 1946 జూలై 4నుంచి 1951 అక్టోబర్ 20 వరకు సుమారు 4వేల మంది సాయుధ పోరాటయోధులు ప్రాణాలు కోల్పోయారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నేపథ్యంలో వందలాది మందికి ఉరి శిక్షలు విధించబడ్డాయి. వాటన్నింటిలో కూడా అంతర్జాతీయంగా దృష్టిని ఆకర్షించింది.

ఉమ్మడి జిల్లాలో 12 మందికి ఉరిశిక్ష...

ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన 12 మందికి ఉరి శిక్ష విధించగా అది 'తెలంగాణ 12"గా అంతర్జాతీయంగా సంచలనం రేపింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా అక్కినేపల్లి, షాబ్దుల్లాపురం (గ్రామాల్లోజరిగిన హత్య కేసులో నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి(నకిరేకల్ మాజీఎమ్మెల్యే), దోమల జనార్ధన్‌రెడ్డి, గార్లపాటి రఘుపతిరెడ్డి, ధూదిపాల చినసత్తిరెడ్డి, మేరా హనుమంతు, మాగి వెంకులు, దాసరి నారాయణరెడ్డి, వడ్ల మల్లయ్య, ఎర్రబోతు రాంరెడ్డి, మిర్యాల లింగయ్య, కల్లూరి ఎల్లయ్య, గులాం దస్తగిరిలకు ఉరిశిక్షలు విధించడం జరిగింది. హైదరాబాద్ గవర్నర్ ప్రత్యేక ట్రిబ్యూనల్‌ను వీళ్లకేసుపై విచారించడం జరిగింది. ఆ విధంగా సైనిక గవర్నర్ ఆదేశాల మేరకు నల్లగొండలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ట్రిబ్యూనల్‌లో 1949 ఏప్రిల్ 1న నమోదైన క్రిమినల్ కేసులలో 1949 ఆగస్టు 13, 14న ఇచ్చిన తీర్పుతో వీరికి మరణశిక్షలు విధించారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి రాకముందే ఉరి శిక్షలు అమలు చేయాలని ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో తీర్పు వెలువడిన 12రోజుల్లో వారిని ఉరితీయబోతున్నారనగా ఈ వార్త జాతీయ, అంతర్జాతీయంగా విశేషంగా ప్రచారమైంది. ఈ క్రమంలో లండన్ నుంచి ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్‌లాయర్స్ అధ్యక్షుడు డీఎన్.ప్రిట్, బొంబాయి నుంచి డేనియల్ లతీఫ్, గణేష్ షాన్‌బాగ్ వంటి న్యాయవాదులు హైదరాబాద్‌కు చేరుకోని అప్పటి స్థానిక న్యాయవాది మనోహర్‌లాల్ సక్సేనాతో కలిసి మరణశిక్షలు ఆపే ప్రయత్నం మొదలుపెట్టారు. జాతీయంగా, అంతర్జాతీయంగా ఆ 12 మంది తెలంగాణ వీరుల మరణశిక్షలు నిలిపివేయాలని టెలిగ్రామ్‌లు, విజ్ఞప్తులు వెల్లువెత్తాయి. చెకోస్లోవికియా, హంగేరియన్ స్వాతంత్ర్య యోధుల సమాఖ్య, ప్రజాతంత్ర న్యాయవాదుల ప్రపంచ సమాఖ్య ఇలా అనేక అంతర్జాతీయ సంస్థలు వారి మరణ శిక్షలు రద్దు చేయాలని ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూను విజ్ఞప్తి చేయడం జరిగింది.1950 జనవరి 26కు ముందు హైదరాబాద్ స్టేట్ హైకోర్టు ఇచ్చిన ఈ మరణశిక్షల కేసును భారత సుప్రీంకోర్టులో సవాలు చేసినప్పటికీఅది వీగిపోయింది. ప్రపంచ దృష్టిని ఆకర్షించిన ఈ 12 మంది ఉరి శిక్ష కేసులో అంతర్జాతీయ న్యాయవాది డీఎన్.ప్రిట్ స్వయంగా చేపట్టడం వల్ల విదేశీ విలేకరులు, రాయబారుల దృష్టిని బాగా ఆకర్షించింది. ఈ క్రమంలో రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ తన అధికారాన్ని ఉపయోగించి వారి మరణశిక్షలను యావజ్జీవ శిక్షలుగా మారుస్తున్నట్లు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఆ మేరకు ఒక్కొక్కరు 6 నుంచి 8 ఏండ్లు శిక్షలు అనుభవించి 1956లో కొందరు, 1958లో మరికొందరు విడుదలయ్యారు. తెలంగాణ చరిత్రలో అతి ముఖ్యమైన ఈ ఉదంతం 'తెలంగాణ12కు తగిన ప్రాముఖ్యత దక్కలేదు.

మల్లారెడ్డిగూడెం వాసుల తిరుగుబాటు

సాయుధ పోరాట కాలంలో నిజాం నిరంకి పాలనకు వ్యతిరేకంగా మల్లారెడ్డిగూడెం (ప్రస్తుతం చింతలపాలెం) వాసులు తిరుగుబాటు జెండా ఎగురవేశారు. నిజాం మిలటరీపై చేసిన తిరుగుబాటులో గ్రామానికి చెందిన ఎనిమిది మంది నేల కొరిగారు. 1948 ప్రాంతంలో హుజూరనగర్ పాతతాలుకాలో దొడ్డా నర్సయ్య, చింతలపూడి రాములు, కోట నారాయణ గ్రామాల్లో కమ్యూనిస్టు దళాలు ఏర్పడ్డాయి. ఈ విషయాన్ని రజాకార్లు పసిగట్టారు. రజాకార్లు వచ్చి మల్లారెడ్డిగూడెం గ్రామాన్ని చుట్టుముట్టారు. గ్రామస్తులు వారిని ఊళ్లోకి ప్రవేశించకుండా కారం పొట్లాలు, వడిశెలు, రాళ్లు, కర్రలతో ఎదురుదాడికి దిగారు. ఆ సమయంలో జరిగిన కాల్పుల్లో యరబోలు అప్పిరెడ్డి, ముంగి వీరయ్య, నందిరెడ్డి సత్తిరెడ్డి మృతి చెందారు. ఆ తర్వాత కూడా నిజాం సైన్యానికి వ్యతిరేకంగా మల్లారెడ్డిగూడెం వాసుల పోరాటం కొనసాగింది. ఈ క్రమంలో 1948 ఆగస్టులో జరిగిన కాల్పుల్లో కందుల గోపి రెడ్డి, చింతిర్యాల రామస్వామి. 1943 జూలైలో జరిపిన కాల్పుల్లో పేరువంగ భూషమ్మ, పేరువంగు తిరుపతమ్మ (తోడి కోడలు), అలుగుల వీరమ్మ మరణించారు. వీరి పోరాట స్ఫూర్తికి చిహ్నంగా సీపీఐ నాయకులు గ్రామ శివారులో స్థూపం నిర్మించారు.

ఊదరబాంబుతో రజాకార్లను తరిమిన బీఎస్ దళం

సూర్యాపేటలో శత్రుమూక ఆధునిక ఆయుధా లతో కాల్పులు జరుపుతుండగా.. దళ సభ్యులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టారు. హైదరబాంబు పెట్టి చంపాలని చూస్తే రేందిరా అన్న ఓ పండు ముసలి మాట సాయుధ దళాలకు కొండంత అండనిచ్చింది. రజాకార్లను అంతమొందించేందుకు ఉపయోగపడిన ఘటన ఆత్మకూర్ (ఎస్) మండలం కోటపహాడ్ గ్రామంలో జరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా సూర్యాపేట తాలూకా కోటపహాడ్ గ్రామంలో 1947లో రజకార్ల మూకపై భీంరెడ్డి నర్సింహారెడ్డి (బీఎన్) ఆధ్వర్యంలో జరిగిన దాడి అది. ఆయన నాయకత్వంలో రావిపహాడ్, బుర్కవర్ల గుట్టలపై క్యాడర్‌కు శిక్షణ ఇస్తున్న సమయంలో రావిపహాడ్ నిజాం ముష్కరులు ప్రజలపై దాడులు చేసి కోటపహాడ్ వైపు వెళ్తున్నారన్న సమాచారం బీఎస్‌కు చేరింది. వెంటనే తన దళాన్ని వేసుకుని కోటపహాడ్ వెళ్లగా.. అప్పటికీ నిజాం ముష్కరులు గ్రామానికి చెందిన వంగేటి లక్ష్మారెడ్డి రెండతస్తుల ఇంటిపైకి చేరుకొని కాల్పులు ప్రారంభించారు, ఆధునిక ఆయుధాలతో జరుపుతున్న ఈ కాల్పులను బీఎస్ రెడ్డి దళం తట్టుకోలేకపోయింది. ఈ సమయంలో ఓ ముసలమ్మ ఇచ్చిన సలహాతో బీఎస్ వందలాది జనం సహాయంతో గడ్డిమోపుల్లో మిర పకాయలు పెట్టి నిప్పంటించి ఇంటిని చుట్టూముట్టారు. దీంతో నిజాం దళాలకు ఊపిరి సల పని పరిస్థితిలో తమ ప్రాణాలు కాపాడుకునేందుకు రైఫిళ్లను భవనం మీదినుంచి కిందపడేసి నాయకురాలా శరణం.. అంటూ వేడుకున్నారు. ఈ సమయంలో నిజాం కమాండర్.. బీఎస్‌ను శరణు.. శరణు అంటూనే సమీపానికి వచ్చి సెనగను మడిమ పట్టుకుని బీఎస్ వైపు తిప్పాడు. ఒకరినొకరు పెను గులాడారు. చివరకు బీఎస్ కాల్చివేయగా కమాండర్ కుప్పకూలాడు. తుదిశ్వాస విడిచేదాకా బీఎస్ ఈ ఘట్టాన్ని గుర్తుచేసుకునేవారు.

రజాకార్ల అకృత్యాలకు ఎదురొడ్డి నిలిచింది చిట్యాల

చిట్యాల మండలంలోని గుండ్రాం పల్లి గ్రామం 1946లో సూర్యాపేట తాలుకాలోని వర్ధమానకోటకు చెందిన సయ్యద్ మక్బూల్ తన అక్క నివాస ముంటున్న గుండ్రాంపల్లికి వలస వచ్చాడు. బతుకుదెరువు కోసం వచ్చి గ్రామంలోని గుమ్మి బక్కా రెడ్డి వద్ద పనిలో చేరాడు. తర్వాత అతను రజాకార్ల సైన్యంలో చేరాడు. ఇక అప్పటి నుంచి మక్బూల్ ఆరాచకాలకు అంతేలేకుండా పోయింది. గుండ్రాంపల్లిలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నివాసముంటూ సాయుధ పోరాటంలో పాల్గొంటున్న వారిని, తనకు ఆడ్డు వచ్చిన వారిని మక్బూల్ హతమార్చే వాడు. మక్బూల్ ఆరాచకాలకు వ్యతిరేకంగా గుండ్రాంపల్లిలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు తమ పోరాటాన్ని కొనసాగించారు. ఏపూర్ రెడ్డి బావి, సైదాబాద్, గుండ్లబావి, అరిగూడెం, పలివెల. వెలిమినేడు, పెద్దకాపర్తి, చిన్నకాపర్తి, ఎలికట్టి గ్రామా లకు చెందిన యువకులు దళాలుగా ఏర్పడ్డారు. వీరు రజాకార్లకు ఎదురొడ్డి దాడులు చేసేవారు. దీనిని సహించని మక్బూల్ ప్రతి దాడులు చేసేవాడు. ఒక సారి అతని దాడిలో దొరికిన 80 మందిని యువకులను గుండ్రాంపల్లిలో బంధించారు. వీరందరిని ఎడ్ల బండికి కట్టేసి గుండ్రాంపల్లి నడిబొడ్డున గల ప్రస్తుతం ఉన్న మసీదు పక్కన ఉన్న బావిలో పడేసి సజీవ దహనం చేశారు. వారి జ్ఞాపకార్థం గ్రామంలో స్తూపం నిర్మించారు. ఆత్మకూర్ అగ్ని కైరటం.. గొట్టిముక్కుల గోపాల్‌రెడ్డి ఆత్మకూర్ (ఎస్) 1948 సెప్టెంబర్ యూనియన్ సైన్యాలు గ్రామాల్లోకి ప్రవేశించిన రోజులనీ సాయుధ దళనాయకులను మట్టుపెట్టే కార్యక్రమంలో పిరంగి మోతలతో కాల్పులతో వెంటాడుతున్నాయి. ఈ క్రమంలో సాయుధ దళాలు పాతర్లపహాడ్ కొత్తకుంట కట్ట తూము (చిన్నబోడు) దగ్గర రక్షణ తీసుకుంటుంది. ఆ సమయంలో మిలటరీ చుట్టుముట్టింది. మూడు వైపుల నుంచి వస్తున్న కాల్పులను మరింత తెగింపుతో గొట్టిముక్కుల గోపాల్‌రెడ్డి దళం మూడు గంటల పాటు హోరాహోరిగా పోరాడింది. చివరకు గోపాల్ రెడ్డి పొట్టలోనుండి వేలాడుతున్న పేగులను చేతబట్టుకొని తుదిశ్వాస విడిచారు. ఈ గోపాల్‌రెడ్డి ఎవరో కాదు సూర్యాపేట తాలుకా ఆత్మకూర్‌లో జన్మించిన వీరుడు.

రావులపెంట యోధుల పాత్ర కీలకం

నిజాం నవాబు ఖాసీం రజ్వీ అగడాలకు, భూస్వాములు, దొరలకు వ్యతిరేకంగా ఆయు ధాలు పట్టి పోరాటం చేసిన వారిలో మిర్యాలగూడ మండలంలోని రావులపెంట యోధుల పాత్ర ప్రధానమైంది. గ్రామానికి చెందిన ఎంతోమంది పోరాట యోధులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బానిసత్వ సంకెళ్లనుంచి తెలంగాణను విముక్తి చేయడానికి నరహంతక నిజాం తుపాకులకు ఎదురొడ్డి నేలకొరిగారు. అప్పట్లో తోపుచర్ల ఫిర్కాలోని రావుల పెంట గ్రామం కేంద్రంగా పోరాటం సాగింది. నాడు నిజాం నవాబు తోపుచర్ల ఫిర్కాలోని గ్రామాల్లో అక్రమ శిస్తు వసూళ్లకు పాల్పడుతుండగా జనం తిర గబడ్డారు. ఆ పోరాటంలో రావులపెంట ప్రధాన కేంద్రంగా జనం.. నిజాం నవాబుకు ఎదురొడ్డారు. రావులపెంటలోని భూస్వామ్య కుటుంబంలో పుట్టిన చల్లా సీతారాంరెడ్డి నిజాం నవాబును ఎదిరించేందుకు ఎన్నో క్యాంపులు నిర్వహించి వారి స్థావరాలపై దాడులు చేశారు. చల్లా సీతారాంరెడ్డితోపాటు నారబోయిన నర్సయ్య, గట్టికొప్పుల రాంరెడ్డి కలిసి మొదటిసారిగా రావులపెంటలో సభ నిర్వహించారు. ఆనంతరం పోరాట యోధులు కొందరు రజాకార్ల స్థావరంపై దాడి చేయడంతో వారు అక్కడి నుంచి పారిపోయారు. ఇందుకు అప్పట్లో గ్రామంలో నిర్మించిన కోట బురుజు నేటికీ చెక్కుచెదరకుండా పోరాట చరిత్రకు నెలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది

నిజాం సైన్యాలపై తిరగబడ్డ 'బాలెంల' బలగం

తెలంగాణ సాయుధ పోరాటం సమయంలో 1946లో అక్టోబర్ 18న ఉదయం 4గంటలకే నిజాం పోలీసులు బాలెంల గ్రామా న్ని చుట్టుముట్టారు. ఇది ముందే గ్రహించిన ప్రజలు వీధుల్లోకి వచ్చారు. పోలీసులను ఎదిరిస్తూ ముందడుగు వేసిన గార్లపాటి అనంతరెడ్డి, పటేల్ మట్టారెడ్డి, సుంకు రంగయ్య మరికొంత మందిపై పోలీసులు తుపాకులు ఎక్కుపెట్టారు.

క్షణాల్లోనే అదే తుపాకులను అందుకొని ఎదురు తిరిగారు. పోనీయక్.. పోనీయక్. దొంగ లీసులు అనే కేకలతో వెనుక నుంచి వెంటారు. నిజాం పోలీసులు అతికష్టం మీద కాల్పులు జరుపుకుంటూనే పరుగులంకించారు. పోలీసుల కాల్పుల్లో పటేల్ మట్టారెడ్డి, గార్లపాటి అనంతరెడ్డి అమరులయ్యారు. చాలామంది గాయపడ్డారు. బాలెంల రైతాంగం తిరుగుబాటు మొత్తం పాలకవర్గాన్ని గడగడలాడించింది. స్వయంగా ఈ ఘటనపైన విచారణ జరపాలని... ఓదార్చాలని నైజాం చక్ర వర్తి తన కుమారున్నే బాలెంలకు పంపడం ఈ ఘటన తీవ్రతకు సాక్ష్యం. అంతేకాదు మృతుల కుటుంబాలను పరామర్శించిన తర్వాత ఎక్స్‌గ్రేషియా చెల్లింపు పేరుతో అమరవీరుల కుటుంబ సభ్యులకు దోసిల్లతో పైసలు పోయడం బాలెంల రైతులు తిరుగుబాటుకు లభించిన నైతిక మద్దతు

ప్రాణాలొడ్డిన వల్లాల యోధులు

శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో 1348 సెప్టెంబర్ 15న ప్రవేశించిన రజాకార్లు మహిళల మానప్రాణాలను తీశారు. ఈ అకృత్యా లను చూసి తట్టుకోలేక రహస్య ప్రదేశంలో ఉన్న గ్రామానికి చెందిన ఏడుగురు యువకులు గద్దపాటి లచ్చయ్య, గుండ్లపల్లి రామయ్య అలియాస్ ఫీక్షింది రామయ్య, గుండ్లపల్లి మల్లయ్య అలియాస్ బుడింగ మల్లయ్య, గుండ్లపల్లి రామయ్య అలియాస్ తిమ్మిరి రామయ్య, చిట్టిప్రోలు శ్రీరంగం, గద్దపాటి బుచ్చయ్య అలియాస్ దుబ్బ బుచ్చయ్య అను ముల శ్రీహరి 1948 సెప్టెంబర్ 166 గ్రామంలోకి వచ్చి నడిబొడ్డులో మువ్వన్నెల జాతీయజెండాను ఎగురవేశారు. రజాకార్లతో పోరాడి వారి చేతుల్లో ఉన్న తుపాకులను లాక్కొనే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఆ ఏడుగురిని రజాకార్లు పట్టుకొని నాడు నిజాం నవాబు నిర్మించిన రెండు గదుల పాఠశాల (నేటి జెడ్పీ ఉన్నత పాఠశాల) ఆవరణలో ఉన్న మర్రిచెట్టుకు కట్టేసి తుపాకులతో కాల్చిచంపారు. అనంతరం మృతదేహాలను పాఠశాల అవరణలోనే ఉన్న ఒక పూరగుడిసెలో వేసి నిప్పుపెట్టి కాల్చిబూడిద చేశారు. అదేవిధంగా గ్రామంలో మరో ముగ్గురు తిరుగ దారులైన గడ్డపాటి వెంకయ్య, గుర్నాల రామయ్య, ఉట్కూరు గ్రామానికి చెందిన మంగలి (నాయీబ్రాహ్మణ) కులానికి చెందిన వ్యక్తిని రజాకార్లు పట్టుకొని కాల్చిచంపారు. ఈ సమయంలో గ్రామానికి చెందిన మహ్మద్ ఖాకర్ ఎంతమందిని కాల్చి చంపుతారురా ముందు నన్ను చంపండిరా.. అంటూ ఎదిరించడంతో ఖాదర్ మాటలు విన్న గ్రామస్తులు ఇళ్లలోనుంచి బయటకు వచ్చి రజాకార్లకు ఎదురు తిరిగారు. దీంతో రజాకార్లు గ్రామం నుంచి వెళ్లిపోయారు.



మతం కంటే మానవత్వమే ముఖ్యం

- జిల్లాలో అన్ని మతాలకు సమాన ప్రాధాన్యత
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- విఘ్నాలకు తావు లేకుండా నిమజ్జనం చేయాలని సూచన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లాలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెడ్డి పిలుపునిచ్చారు. మతం కన్నా మానవత్వం ముఖ్యమన్నారు. నల్గొండ జిల్లా మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిందని, గడచిన 30ఏండ్లలో జిల్లాలో ఎలాంటి చిన్న సంఘటనలు సైతం చోటు చేసుకోలేదని తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని పాతబస్తీలో గల హనుమాన్ నగర్ 1వ వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గణేష్ శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గణేష్ శోభాయాత్రను జిల్లా అంతట సంతోషంగా జరుపుకోవాలన్నారు. జిల్లాలో అన్ని మతాలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇందులో భాగంగా ఇదివరకే ఈద్గాను అభివృద్ధి చేశామన్నారు. అలాగే ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సైతం అభివృద్ధి చేస్తామని తెలిపారు.

త్వరలో కేంద్ర మంత్రితో శంకుస్థాపన...

నల్గొండ జిల్లాను రాష్ట్రంలోనే మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తున్నానని మంత్రి తెలిపారు. ముఖ్యంగా 2000 కోట్ల రూపాయలతో హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి 6 లైన్ల విస్తరణ పనులకు త్వరలోనే కేంద్ర మంత్రి గడ్కరితో శంకుస్థాపన చేయించనున్నామన్నారు. 450 కోట్లతో నల్గొండ పట్టణంలో రోడ్లు, డ్రైన్ల వంటి పనులు జరుగుతున్నాయని, పది లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన 10 తాగు నీటి ట్యాంకులు, 15 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన 5 తాగునీటి ట్యాంకులు స్లాబ్ దశకు చేరుకున్నాయని,త్వరలోనే పనులు పూర్తయితాయని చెప్పారు.

రెండేండ్లలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీతో పాటు, సీసీ రోడ్లను పూర్తి చేస్తామన్నారు. పేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకుగాను హౌసింగ్ బోర్డ్ కి చెందిన 50 ఎకరాల స్థలాన్ని సేకరించామన్నారు. మరో 25 ఎకరాలలో 80 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ పనులు త్వరలోనే ప్రారంభించనున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ గణేష్ నిమజ్జనాన్ని శాంతియుతంగా జరుపుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, అందరినీ కలుపుకుని నిమజ్జనాన్ని శాంతియుతంగా జరపాలన్నారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు 600 మంది పోలీసులు అధికారులు, సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నామని, సీసీ కెమెరాలతో పాటు, డ్రోన్ కెమెరాలను సైతం వినియోగిస్తున్నామని, యువత ఎక్కడ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడవద్దని, శాంతియుతంగా నిమజ్జనం జరిగేందుకు సహకరించాలని కోరారు. మున్సిపల్ చైర్మెన్‌బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు విజయకుమార్ ,వక్త అప్పల ప్రసాద్, చింత సాంబమూర్తి, శాంతి కమిటీ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఖలీమ్, ఆఫీస్, గోలీ మధుసూదన్ రెడ్డి, సంపత్, నాగం వర్షిత్ రెడ్డి తదితరులు మాట్లాడారు.

కలెక్టర్ ఎస్పీని సన్మానించిన మంత్రి...

జిల్లాలో ప్రత్యేకించి నల్గొండ పట్టణంలో వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు కృషిచేసిన కలెక్టర్, ఎస్పీ , అడిషనల్ ఎస్పీ, డిఎస్పి, పోలీసు అధికారులు , ఆర్డీవో, ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులను మంత్రి శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, అబ్బగోని రమేష్ గౌడ్, డీఎస్పీ శివరాంరెడ్డి, ఆర్డీఓ రవి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, తహసిల్దార్ శ్రీనివాస్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

13.50 లక్షలు మాత్రమే పలికిన లడ్డు...

జిల్లా కేంద్రంలోని పాత బస్తి లో గల 1 నెంబర్ గణపతి విగ్రహం దగ్గర లడ్డు వేలంలో 13.50 లక్షలు పలికింది. గత ఏడాదితో పోలిస్తే లడ్డు ధర సగానికి పైగా తక్కువగా పలికింది. గత ఏడాది 36 లక్షలు పలికిన లడ్డు ఈసారి 13.50 లక్షలు పలికింది.

తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి , జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గూడూరు లో సాయుధ పోరాటంలో పాల్గొన్న పెద్దరపు లచ్చయ్య, బొంగరల కనకమ్మ, ముగల లక్ష్మమ్మలను సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయుధ పోరాట చరిత్ర రైతులు లిఖించుకున్న చరిత్రని భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టులు చేసిన త్యాగాలకు నిలువెత్తు నిదర్శనమని దోపిడీపై సాగించిన ప్రజాయుద్ధం అన్నారు. 'బాంచన్ దొర నీ కాల్మొక్తా' అన్న నోటితోనే 'నీ గోరి కడతా కొడకా' అంటూ కుల మతాలకతీతంగా సమస్త మానవాళి నాటి క్రూర పాలకులపై విరుచుకుపడ్డారని పేర్కొన్నారు. ఎర్రజెండా చేతబూని పోరుబాటలో కదం తొక్కారని, బానిస సంకెళ్లను తెంచుకుని శత్రువులను తరిమి కొట్టారన్నారు. ఆ భీకరపోరులో తుపాకి పట్టి కిరాతక సైన్యంపై పోరాడిన వారు కొందరైతే పరోక్షంగా అండగా నిలబడ్డ ధీరులు కోకొల్లలని అటువంటి చరిత్ర ను మత కోణం లో చూస్తున్న బీజేపీ కు ప్రజలు బుద్ధిచెప్పాలని వారు పిలుపునిచ్చారు. రైతాంగ పోరాటంలో ఆ వీరుల పోరాటం మనకు స్ఫూర్తి కావాలి. హింసకు వ్యతిరేకంగా పోరాడే చైతన్యం పొందాలని, అదే వారి త్యాగాలకు మనమిచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, నాయకులు బొగ్గారపు కృష్ణయ్య, శ్రీనివాస్, గోపి, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైన్స్‌షాపులను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

- ఉదయాన్నే మందు తాగుతున్న వారిని మందలించిన ఎమ్మెల్యే
- ఉదయం పూట పర్మనెంట్ రూములకు అనుమతి ఇవ్వొద్దని
- వైన్ షాప్ యజమానులకు ఎమ్మెల్యే హుకుం జారీ

నవతెలంగాణ-మునుగోడు



మద్యానికి బానిసైన మందు బాబుల తాగుడును తగ్గించాలనే దృఢ సంకల్పంతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోమవారం మండల కేంద్రంలోని అన్ని వైన్ షాపులను ఆకస్మిక తనిఖీ చేశారు . వైన్ షాపులో ఉన్న మందు బాటిళ్లను పరిశీలించి నకిలీ మందు అమ్ముతున్నారా ..? అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు . బెల్ట్ షాపులకు మందు అమ్ముతున్నారా అంటూ ఆరా తీశారు .వైన్ షాప్ పక్కనే ఉన్న ఫర్మేంట్ రూములను పరిశీలించేందుకు వెళ్లిన ఎమ్మెల్యేకు పర్మినెంట్ రూముల్లో ఉదయాన్నే మద్యం తాగుతున్న వారు దర్శనం ఇవ్వడంతో ఆగ్రహానికి గురైన ఎమ్మెల్యే మందుబాబులపై విరుచుకుపడ్డాడు. ఉదయాన్నే ఇలా తాగుడుకు బానిసైతే కుటుంబ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు . వెంటనే మద్యం బాబులను పర్మిట్ రూము నుండి ఎమ్మెల్యే బయటికి పంపించారు. ఉదయం పూట పర్మిట్ రూముల్లో మద్యం సేవించేందుకు అనుమతి ఇవ్వద్దని వైన్ షాప్ యజమానులకు హుకుం జారీ చేశారు . సాయంత్రం 6 గంటల తర్వాతనే పర్మిట్ రూములకు అనుమతి ఇవ్వాలని వైన్ షాప్ యజమానులకు సూచించారు. ఉదయం పూట పర్మిట్ రూములకు అనుమతిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు. వైన్ షాప్ యజమానులు గ్రామాలలో బెల్ట్ షాపులకు మద్యం అమ్మకాలు జరుపుతే ఎంతటి వారినైనా సహించేది లేదు అని అన్నారు. సూచనలను పాటించకుండా వ్యవహరిస్తే వైన్ షాపుల లైసెన్సులు రద్దు అవుతాయని హెచ్చరించారు . ఎమ్మెల్యే వెంట మునుగోడు ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు , మాజీ మండల అధ్యక్షుడు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జక్కల శీను , మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్ , మండల సీనియర్ నాయకులు చెరుపల్లి వెంకన్న , ముచ్చపోతుల శ్రీనివాస్ , ఎమ్మెల్యే వీరాభిమానులు జిట్టగోని సైదులు , బెల్లి పూర్ణ యాదవ్ , బోయపర్తి ప్రసాద్ , జాల మణి తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన శోభాయాత్రలో..
యువకునిపై కత్తిపోటు

నవతెలంగాణ- దేవరకొండ



గణేష్ నిమజ్జన శోభాయాత్ర దేవరకొండ పట్టణంలో యువకుడు పై కత్తితో దాడి చేసిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పట్టణంలోని ముత్యాల బజారుకు చెందిన పులిజాల శంకర్ పై బొడ్రాయి బజార్ కు చెందిన భూష రాజు సంతోష్ దాడి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. సోమవారం నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా పట్టణంలోని వినాయక విగ్రహాలను గాంధీ బజార్ నుండి ప్రదర్శనగా వెళ్లి వివిధ చెరువులలో నిమజ్జనం చేస్తారు. దీనిలో భాగంగా గాంధీ బజార్లో వినాయకుల ప్రదర్శన వెళుతున్న సమయంలో ఇరువురి మధ్య గొడవ జరిగి కత్తిపోటుకు దారితీసింది .శంకర్, సతీష్ ఇరువురు స్నేహితులే, మద్యం మత్తులో జరిగిన గొడవలో దాడికి దారి తీసింది. కత్తితో దాడి చేసిన సతీష్ ను పోలీసులు అదుపులో తీసుకున్నట్లు సమాచారం.

సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవ తెలంగాణ - క్లాక్ టవర్

నేడు 17 ఉదయం 11 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవన్లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సభ జరుగుతుంది ఈ సభకు పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, వామపక్షవాదులు, నాయకులు, కార్యకర్తలు,అందరూ హాజరై విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

పంటలకు నీళ్లు వదిలి రైతులను ఆదుకోవాలి

● సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ఎండిపోతున్న పంటలకు నీళ్లు వదిలి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని అమరవరం గ్రామంలో ఎండిపోతున్న పంట పొలాలను పరిశీలించి అనంతరం హుస్సేన్ మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలకు కాలువ కట్టలు తెగి టెండర్ల పేర్లతో కాలయాపన చేయటం వలన ఏమీ ఆదారం లేని రైతుల పంట పొలాలు ఎండిపోతున్నాయన్నారు. అధికారులు త్వరగా కాలువలకు మరమ్మతులు చేసి నీటిని విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, మాదూరి నరసింహాచారి, పారుపల్లి శ్రీనివాస్, సామల అనిమిరెడ్డి, ఉస్తెల సైదిరెడ్డి, షేక్ ఖాసీం, శాఖమూరి కృష్ణమూర్తి, కట్ట చిన్న గోపాలరావు, తేనె సీతారాములు, వెంకన్న పాల్గొన్నారు.

నవతెలంగాణ

సూర్యాపేట

2

మంగళవారం | సెప్టెంబర్ 17, 2024 | www.navatelangana.com

అబ్బయ్య కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)



మండలంలోని గట్టికల్లు గ్రామంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గుండు అబ్బయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. సోమవారం వారి కుటుంబాన్ని సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పరామర్శించి వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకటరెడ్డి, మండల కార్యదర్శి అవిరె అప్పయ్య, ఎరుకల నాగరాజు, రాచకొండ సైదులు, గుండు లింగయ్య, గుండు రమేష్, గుండు పెదలింగయ్య, మాజీ సర్పంచ్ మడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి నిత్యం ఉద్యమాలు

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-కోదాడ రూరల్

దేశంలో, రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) అనునిత్యం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం అనంతగిరి మండలం గోండ్రియాల గ్రామంలో షేక్ కబీర్దాస్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ మహాసభలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలే ధ్యేయంగా గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజా పోరాటాలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని, 6 గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెల్లిందని వారన్నారు. అనంతరం వరదలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి



మాట్లాడారు. భారీ వర్షాలకు పంట పొలాలు తీవ్రంగా నష్టపోయాయని రైతుకు ఎకరానికి ఐదు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని ఆ ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని వారన్నారు. రైతులకు ఎలాంటి శరత్తులు లేకుండా రుణమాఫీ చేయాలని రైతు భరోసా వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని వారన్నారు. అనంతరం శాఖ కార్యదర్శిగా షేక్ కబీర్దాసును ఏకీగ్రభంగా ఎన్నుకోవడం జరిగింది. సమావేశ అనంతరం అకాల వృక్షాలకు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించడం జరిగింది. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు ,అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, కమిటీ సభ్యులు మన్యం వెంకటయ్య, లక్ష్మణరావు, జుట్టు కొండ వీరయ్య, సాధే కోటేశ్వరరావు, బిక్షమయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతె

తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట ఉత్సవాలు నిర్వహించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బత్తిని పెంటయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. సాయిధ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని బిజెపి పార్టీ సాయుధ పోరాటాన్ని వక్రీకరించే దుర్మార్గమైన పద్ధతికి వడి గట్టిందన్నారు సాయుధ పోరాట ఫలితంగా దేశంలో భూసంస్కరణ చట్టం అమలైంది అన్నారు నేటి చరిత్రను వ్యక్తీకరించే బిజెపి తప్పుడు పద్ధతులను ప్రజలు ఎల్లవేళలా ఎండ గట్టాలన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి మండల కమిటీ సభ్యులు నాగం మల్లయ్య కిన్నెర పోతయ్య చర్లపల్లి మల్లయ్య బానోతులచ్చిరాం దోసపాటి శ్రీను కుర్రబోయిన మల్సూరు దోసపాటి చిన్న శీను గురజాల నాగయ్య భానోతు వెంకన్న బత్తిని వెంకటేశ్వర్లు రమేష్ పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు

16 ఏళ్లకే తుపాకీ పట్టిన వీరనారి మల్లు స్వరాజ్యం

నవతెలంగాణ-సూర్యాపేట



తెలుగు రాజకీయాలు, సామాజిక రంగాల్లో మల్లు స్వరాజ్యం అనే పేరు అందరికీ తెలిసిందే. ఉద్యమకారిణిగా, రాజకీయ నాయకురాలిగా, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలిగా అందరికీ సుపరిచితమే. భూస్వామ్య కుటుంబంలో జన్మించిన స్వరాజ్యం.. చిన్న తనంలోనే మాగ్జిం గోర్కీ 'అమ్మ' నవల ప్రేరణతో సామాజిక దురాచారాలపై పిడికిలి బిగించారు. నిజాం పాలనలో దొరలకు, రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తికోసం తెలంగాణ విముక్తి కోసం జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించారు. సూర్యాపేట జిల్లాలోని (ఉమ్మడి నల్గొండ జిల్లాలోని)తుంగతుర్తి నియోజకవర్గంలోని కర్విరాల కొత్తగూడెంలో మల్లు స్వరాజ్యం జన్మించారు. 1931లో భూస్వామ్య కుటుంబంలో పుట్టిన ఆమె చదివింది ఐదో తరగతి వరకే. తన సోదరుడు భీమిరెడ్డి నర్సింహారెడ్డి, భర్త మల్లు వెంకట నర్సింహారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ పోరాట మార్గంలో అలుపెరగని పయనం చేశారు. జమీందారుల కుటుంబంలో పుట్టినప్పటికీ.. భూస్వాములకు వ్యతిరేకంగా ఆమె పోరాటం చేశారు. అప్పటి నిజాం సర్కార్ ఆమె తలపై 10 వేల రివార్డు ప్రకటించినా.. ఎవ్వరికీ చిక్కకుండా తప్పించుకున్నారు. 12 ఏళ్లకే పోరుబాట పట్టి ప్రజల మధ్య తిరిగారు. వెట్టిచాకిరీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ పిలుపు మేరకు ఉద్యమాలు చేశారు. వెట్టిచాకిరీ బాధితులకు బియ్యాన్ని పంపిణీ చేశారు. తన భర్త మల్లు వెంకట నర్సింహా రెడ్డి, సోదరుడు భీమిరెడ్డి నర్సింహారెడ్డితో తెలంగాణ సాయుధ పోరాటంలో పాలుపంచుకున్నారు. మల్లు స్వరాజ్యం, భీమిరెడ్డి నర్సింహారెడ్డిలపై ఆగ్రహంతో రజాకార్ మూకలు 1947లో మల్లు స్వరాజ్యం ఇంటికి నిప్పంటించారు. ఈ ఘటనలో ఆమె ఇల్లు పూర్తిగా తగలబడిపోయింది. అదే సమయంలో అజ్ఞాతంలో ఉన్న స్వరాజ్యాన్ని పట్టిస్తే రూ.10వేలు నజరానాను నిజాం ప్రభుత్వం ప్రకటించింది. అప్పటికీ ఆమె వయస్సు 18 ఏళ్లే కావడం గమనార్హం. పిస్టోల్ గురిపెట్టినా సడలని ధైర్యం ఆమె సొంతం. తనకు 91ఏళ్ల వయోభారంలోనూ నిరంతరం ఆమె ప్రజల కోసమే పనిచేశారు. తుంగతుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పనిచేశారు. రెండవ దఫా సీపీఐఎం తరఫున ఎమ్మెల్యేగా పనిచేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకురాలిగా పనిచేశారు. నల్గొండకు చెందిన ప్రముఖ సాహితీవేత్త తెలంగాణ యోధుడు భీంరెడ్డి నర్సింహారెడ్డితో కలిసి 'చైతన్యమానవి' అనే పత్రికలో పనిచేశారు. మల్లు స్వరాజ్యంకు కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమార్తె పాదూరి కరుణకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు. పెద్ద కుమారుడు మల్లు గౌతమ్ రెడ్డికి కుమారుడు, కూతురు వున్నారు. ఈయన సిపిఐఎం నల్గొండ జిల్లా కమిటీ సభ్యునిగా పని చేస్తున్నారు. ఇక చిన్న కుమారుడైన మల్లు నాగార్జునరెడ్డికి ఇద్దరు కుమారులు వున్నారు. ఈయన పార్టీకి సూర్యాపేట జిల్లా కార్యదర్శిగా పని చేస్తున్నారు. నాగార్జున రెడ్డి భార్య మల్లులక్ష్మి ఐద్వా రాష్ట్ర కార్యదర్శిగా, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా పని చేస్తున్నారు. కాగా స్వరాజ్యం భర్త మల్లు వెంకటనర్సింహారెడ్డి అనారోగ్యంతోనే 2004, డిసెంబర్ 25న మృతి చెందారు. తీవ్ర అస్వస్థకు గురైన మల్లు స్వరాజ్యం హైదరాబాద్‌లోని కేర్ ఆసుపత్రిలో 'లాల్ సలామ్' అంటూ పిడికిలి బిగించారు. కాగా ఆమె పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు నల్గొండలోని మెడికల్ కళాశాలకు అప్పగించారు.

తెలంగాణ సాయిధ పోరాట పాలికేక భీమిరెడ్డి



పువ్వు పుట్టగానే పరిమళించి నట్లు ఆ బాలుడు భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికిని నోరులేని మట్టి మనుస్సుల కోసం ఉదయించిన సూర్యుడుగా వెలిగై నాలుగు దిక్కుల ప్రకాశించినాడు. దొరల భూస్వాముల ఆగడాలను ఎదిరించే అయుధమై పోరు జెండాయి పొలికేక అతడే అయితడని ఎవ్వరూ అనుకోలే.. ఆయన ఎవ్వరో కాదు పులి బిడ్డా భీమిరెడ్డి నర్సింహారెడ్డి. తుంగతుర్తి ప్రాంతం కరవిరాల కొత్తగూడెంలో ఒక భూస్వామ్య కుటుంభంలో పుట్టిన ఐదుగురు సంతానంలో పెద్ద కొడుకు బిమిరెడ్డి. సాయుధ పోరాటంలో తనతో పాటు ఉద్యమంలోకి ఆయుధం పట్టుకొని అన్న అడుగు జాడల్లో నడిచిన వీర వనిత మల్లు స్వరాజ్యం స్వయానా ఆయన సోదరి. 15 సవంత్సరాల వయస్సులో తన తండ్రి గోరెంట్ల దొరతో రైతుల పక్షాన నిలబడి కలబడిన తీరు బిఎన్‌ను ఎంతో ఉత్తేజ పరిచింది. ఇంటికి వచ్చే పేద రైతులు వారిని ఆదరించే తల్లి తాపత్రయం చూసి ఆయనలో అన్యాయం మీద తిరుగుబాటు చేయాలనే బీజం పడింది. రైతు ఇంటిలో పుట్టి నప్పటికి కష్ట జీవుల బాధలు గాధలు, బరువులు, ఆకలి మంటలు కళ్లారా చూసి చలించాడు. గోరెంట్ల గ్రామం నుండి దేవులపల్లి వెంకటేశ్వరరావు రహస్యంగా పంపిన కమ్యూనిస్ట్ సాహిత్యం,లెనిన్ రాసిన పల్లెటూరి పేదలకు లేఖ, మాక్సిం గోర్కీ రాసిన అమ్మ నవల, 1942 లో రాజారెడ్డి, తన సోదరి శశిరేఖ, ప్రియం వధ తో కలిసి 9వ ఆంధ్రమహాసభకు హాజరైన అనుభవం తనను పెద్ద ప్రభావితం చేసింది. మొదటి సారి కామ్రేడ్ పదం విన్నాడు.నిజాం వ్యతిరేక శక్తులందరిని ఆ సమావేశం పరిషయం చేసింది. అరుట్ల దంపతులతో పరిచయము కుదిరింది. వెట్టిచాకిరితో వృత్తి కులాలను భూస్వాములు కట్టుబానిసలుగా చేసింది. పాలకుర్తిలో ఒక సాధారణ మహిళ ఇసునూరు రామచంద్రారెడ్డి దేశ్ ముఖ్ ఆగడాలు ఎదిరించి తన ఇంటినే పార్టీ కార్యాలయంగా మార్చింది. ఐలమ్మ భర్త, కొడుకు గుండాలపై ఒకే పెట్టున దూకి అడ్డుకున్నారు. కామ్రేడ్ బిఎస్ దళం పాలకుర్తి చేరి పొలం కోసి ఇంట్లో పోసి అడ్డొచ్చిన ఇసునూర్ గుండాలను తరిమి కొట్టారు. ఈ క్రమంలోనే ఎర్రజెండా జిందాబాద్, వెట్టి చాకిరి పోవాలి, దున్నేవానికే భూమి వంటి నినాదాలతో సాగుతున్న ఊరేగింపుపై గుండాలు దొంగ చాటుగా గురిపెట్టి కాల్చారు. యువ నాయకుడు కొమురయ్య గుండెకు తూటా దిగి నెలకొరిగారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కోమరయ్య మరణంతో కామ్రేడ్ బిన్ ఉద్రుక్తుడై సింహాల నలువైపులా గర్జించాడు. పారిపోతున్న విసునూరు దొరల కచడాల వెంటబడి దొరికినోన్ని దొరికినట్లే గురిపెట్టి చావగొట్టారు. ఆయన పోరాటం అనంతరం మూడుసార్లు ఎంపీగా, రెండు దఫాలుగా ఎమ్మెల్యే గా గెలిచాడు.

తెలంగాణ పోరాటానికి ఉత్ప్రేరక గీతం యాదగిరి 'బండెనుక బండిగట్టి'



తెలంగాణ సాయుధ పోరాటంలో బండి యాదగిరి అనే గెరిల్లా యోధుడిది విభిన్నమైన పోరాట పాఠం. రాత్రిబడిలో రాత నేర్చుకుని తమలాంటి బానిస బతుకుల రాతను మార్చాలనుకున్నాడు. తన తుదిశ్వాస తర్వాత కూడా శత్రువు గుండెల్లో ప్రతిధ్వనించే పోరాట గీతాన్ని రచించిన కవి బండి యాదగిరి. 'బండెనుక బండిగట్టి పదహారు బండ్లుగట్టి.. ఏ బండ్లేపోతవ్ కొడుకో.. నైజాం సర్కరోడ.. నాజీల మించినోడ" అనే పాట యాదగిరి కలంలోంచి గళంలోకి దూకి తెలంగాణ సాయుధ పోరాట క్షేత్రమంతా మారుమ్రోగింది. సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గం, నూతన్ కల్ మండలం ఎల్కపల్లి గ్రామంలో 1920లో జన్మించాడు. ఎర్రబాడు భూస్వామి జన్నారెడ్డి ప్రతాపరెడ్డి ఇంట్లో వ్యవసాయ కూలీగా పని చేస్తున్నప్పుడే దొరల దాష్టీకమంతా అనుభవమైంది. బిఎస్ తిరుగుబాటుల్లో, ఎదురుదాడుల్లో వెనుకంజ వేయకుండా ముందు వరుసలో నిలబడి తుపాకీ పట్టుకున్న ఉద్యమకారుడు యాదగిరి.

"బండెనుక బండిగట్టి పదహారు బండ్లు గట్టి' అనే పల్లవిలోనే ప్రాణభీతితో ఏ బండ్లో దాక్కున్నాడో దొరా నా కొడకా' అనే వెక్కిరింపు అందరికీ అందుతుంది. "పండిన పంటనంతా తిండికై ఉంచకుండా తీసుకెళ్లినావు" అనే చరణంలో ప్రజల ఆకలి అగ్నుల సెగలు తగులుతాయి. "కంచారు గాడ్దులను, లంచ గొండి పోలీసోళ్ళు నువ్వు పెంచినావు కొడుకో" అనే చరణంలో పాలక వ్యవస్థలు భ్రష్టుపట్టిన తీరును తెలుపుతుంది. లంచగొండితనం పోలీసులకు వారసత్వంగా నిజాం రాజుల నుండి అందినట్లు అర్ధమవుతుంది.

"చుట్టు పట్టు సూర్యాపేట.. నట్టనడుమ నల్లగొండ.. ఆవాల హైదరాబాదు.. తర్వాత గోల్కొండ గోల్కొండ ఖిల్లా కింద నీ ఘోరి కడతాం కొడుకో నైజాము సర్కరోడా.. ఓ నైజాము సర్కరోడ " పాటలోని చివరి చరణాలు ఇవి. తెలంగాణ పోరాటం ఉధృతంగా జరుగుతున్న సూర్యాపేటను నల్లగొండను తలుచుకుంటూ తమ యుద్ధ పరిధిని ఎంతవరకు విస్తృత పరచుకోవాల నేది నిర్దేశించుకున్నాడు. ఈ పాట విశాలాంధ్ర పత్రికలో 1948 లో ప్రచురితమైంది. ఆ తర్వాత బి.నరసింగరావు 'మాభూమి' చిత్రంలో గద్దర్ గళం నుంచి వెలువడి అమిత ప్రజాదరణ పొందింది. కొత్తతరంలోకి ఉద్యమావేశాన్ని ప్రవహింపజేసింది. యాదగిరి 1947లో సాయుధ పోలీసులు మిల్ట్రీతో పోరాడుతూ క్షతగాత్రుడైన వారికి బందీగా చిక్కాడు. అనేక చిత్రహింసలకు గురైనా తమ విప్లవ రహస్యాలు వెల్లడించని నిజమైనా కామ్రేడ్ యాదగిరి. తుది శ్వాస విడుస్తూ కూడా "నిజాం రాజ్యం నశించాలి కమ్యూనిజం జిందాబాద్ ఎర్రజెండా జిందాబాద్" అనే నినాదాలతో నిప్పులు గ్రక్కుతూ తెలంగాణ ప్రజలకు విప్లవస్ఫూర్తిని ఉద్యమ చైతన్యాన్ని అందించాడు. తన మరణానంతరం తన పాట విప్లవోద్యమాలకు ఉత్ప్రేరక గీతంగా ఊరేగింది.

32 పోలీస్ స్టేషన్‌లను గడగడలాడించిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు కోట వెంకట్ రెడ్డి



చుట్టుముట్టూ సూర్యాపేట.. నట్ట నడుమ నల్లగొండ.. నువ్వు పోయేది హైదరాబాదు.. దాని పక్కన గోల్కొండ.. గోల్కొండ ఖిల్లా కింద నీ గోరి కడతాం కొడుకో... నైజాం సర్కరోడా... అంటూ నైజాం గుండెల్లో దడ పుట్టించి 32 పోలీస్ స్టేషన్ లను గడగడలాడించిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు కోట వెంకట్ రెడ్డి. సూర్యాపేట జిల్లా మోతే మండలం బుర్కచర్ల గ్రామానికి చెందిన కోట వెంకట్ రెడ్డి తల్లిదండ్రులు కోట లచ్చిరెడ్డి, సీతారావమ్మలు. వీరికి ఒక సోదరుడు కోట చిన సత్యనారాయణ రెడ్డి, కోట వెంకట్ రెడ్డిలు వున్నారు. రెడ్డి హాస్టల్ లో మాజీ ఎంపీ తెలంగాణ సాయుధ పోరాట యోధులు బొమ్మగాని ధర్మ బిక్షంతో పరిచయం ఏర్పడి కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను గురించి ధర్మ దీక్షతో చర్చించేవారు. ఆ రోజుల్లో సూర్యాపేట పట్టణంలోని ఉప్పల రామ్మూర్తి కొట్టులో అనా పైసలు (6 పైసలు) పెట్టి మూడు యాక్సా బేళ్లను కొని సూర్యాపేటలో పందిరి లక్ష్మయ్య ఇంకా ఇద్దరు మనుషులను జైల్లో ఊచలు కోసి తప్పించారు కోట వెంకటరెడ్డి. ఆ తర్వాత ఆత్మకూరు (ఎస్)మండలం కోటపాడు గ్రామంలో ఆరుగురు పోలీసులను హతమార్చినారు. దీని తర్వాత అత్యాధునిక ఆయుధాల కోసం 32 పోలీస్ స్టేషన్‌లలో బాంబులు వేసి అయుధాలను ఎత్తుకు వచ్చి పార్టీ కార్యకర్తలకు ఇచ్చారు. రావి నారాయణరెడ్డి, బొమ్మగాని ధర్మ బిక్షం,భీమిరెడ్డి నరసింహారెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, కోదాటి నారాయణరావు వంటి నాయకులతో కలిసి పని చేశారు. వీరి సహచరులు మద్ది కాయల ఓంకార్, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, చల్ల సీతారాంరెడ్డి, హరి బండి లక్ష్మీనారాయణ, కొండవీటి గుర్నాథ్ రెడ్డి ,దొడ్డ నరసయ్య, కోలూరు మోహన్ రావు, పిండి పూలు వెంకటనారాయణ వంటి వారు వీరికి శిష్యులుగా ఉన్నారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కొలిశెట్టి వెంకయ్య కీలక పాత్ర



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కొలిశెట్టి వెంకయ్య భీమ్ రెడ్డి నరసింహారెడ్డి దళంలో కీలకమైన పాత్ర పోషించారు. జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామంలో తల్లిదండ్రులు కొలిశెట్టి వెంకట, నరసయ్య రామనరసమ్మలకు ఆయన 1918 సంవత్సరంలో జన్మించారు. ఆయన యుక్త వయసులో ఉండగానే బిమిరెడ్డి నర్సింహారెడ్డి పోరాట పటిమకు ఆకర్షితులయ్యారు. దీంతో ఆయన బిమిరెడ్డి దళంలో చేరారు.వెంకయ్య చేరికతో ఆయా గ్రామాల్లో రజాకార్ల కు వ్యతిరేకంగా పోరాటాలు తీవ్రంగా చేపట్టారు. ఇందులో భాగంగా రజాకార్లకు వ్యతిరేకంగా మొట్టమొదటిగా తిమ్మాపురంలో గ్రామ రక్షణ దళం ఏర్పాటు చేశారు. బిమిరెడ్డి ఆదేశాలతో దళాన్ని బలోపేతం చేస్తూ రజాకార్ల చర్యలను ప్రతిఘటిస్తూ వారిని తరిమికొట్టారు. భూస్వామ్య వ్యవస్థకు రజాకార్ల కు వ్యతిరేకంగా పోరాటాలు తీవ్రంగా చేయడంతో వెంకయ్యను ఎలాగైనా పట్టుకోవాలని ఆనాడు రజాకార్ల మూకలు ప్రయత్నాలు చేశాయి. దీంతో వెంకయ్య మూడు సంవత్సరాల అజ్ఞాతవాసం లోకి వెళ్లారు.అనంతరం వచ్చిన తర్వాత జరిగిన పోరాటాల్లో పాల్గొన్నారు. ఈయనకు ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు. వీరిలో పెద్ద కుమారుడు కొలిశెట్టి యాదగిరిరావు విద్యార్థి దశ నుండి ఎస్ఎఫ్ఐ ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శిగా పని చేశారు. అనంతరం ఉమ్మడి నల్లగొండ జిల్లా సిఐటియు కార్యదర్శిగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన సూర్యాపేట జిల్లా సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులుగా పనిచేస్తున్నారు. వెంకయ్య మరో కుమారుడు ప్రజానాట్యమండలిలో పనిచేశారు.

నిజాం ప్రభుత్వాన్ని ఎదురొడ్డి పోరాడిన వీరశాలి దాసరి కోటయ్య



నిజాం ప్రభుత్వాన్ని, రజాకార్లను గడగడలాడించి వారి గుండెల్లో నిద్రపోయిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దాసరి కోటయ్య. చివరి దశలో మట్టి గోడల మధ్యనే దీనావస్థలో తనువు చాలించాడు. నిజాం ప్రభువు కబంధహస్తాల నుండి తెలంగాణ ప్రజల ధన, మాన ప్రాణాలను కాపాడిన ధీర శాలి. అనర్హులు అందరికీ పెన్షన్ ఇచ్చిన ప్రభుత్వాలు పోరాట యోధుడికి మాత్రం ఫ్రీడమ్ ఫైటర్ పెన్షన్ ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించాయి. జిల్లాలోని నూతనకల్ మండలం వెంకేపల్లి (ఎలకపల్లి) గ్రామానికి చెందిన దాసరి కోటయ్య యుక్త వయసు నుండే సాయుధ పోరాటానికి ఆకర్షితుడయ్యాడు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ పోరాట యోధుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి దళంలో సెంట్రీ గా పనిచేస్తున్న బండెనక బండి కట్టి పదహా రేడ్ల బండి కట్టి ఏ బండిలో వస్తావు కొడకో నైజాము సర్కరోడా అనే పాట సృష్టికర్త నాగేల్లి యాదగిరి దళంలో కోటయ్య సభ్యుడిగా చేరాడు. నాటి రజాకార్ల లాఠీ , తూటా దెబ్బలను ధైర్యంగాఎదుర్కొన్నాడు. భార్య అచ్చమ్మ యాభై ఏళ్ల కిందటే చనిపోయింది. కూతుళ్ళు ఎల్లమ్మ సూరమ్మలు అత్తారింటికి వెళ్లి పోయారు. కుమారులు రామస్వామి, ముత్తయ్య లు బతుకుదెరువు కోసం కుటుంబాలతో వలస వెళ్లారు. ఇక మిగిలిన కోటయ్య తనకు చెందిన మట్టి గోడల మధ్యనే కొన్ని సంవత్సరాలుగా అర్ధాకలితో పరితపిస్తూ గడిపాడు. ఈ క్రమంలోనే గ్రామస్తులు పూటకు ఒక్కరు చొప్పున కోటయ్య గ్రామస్తులు అన్నం పెడుతూ వచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలొడ్డిన యోధులకు రాష్ట్రం ఏర్పడిన తర్వాత వారి దుర్భర పరిస్థితి అగమ్యగోచరంగా గడిచింది. రాష్ట్ర ప్రభుత్వం అయినా కనీసం ఆ పోరాట యోధుల జ్ఞాపకాలను స్మరిస్తూ నేటి తరానికి దిక్సూచిగా నిలవాలని పలువురు కోరుతున్నారు.

తుపాకీ చేతపట్టి పేద ప్రజలను కాపాడిన వీర యోధుడు చిన్నపంగి గోపయ్య

వీర తెలంగాణ సాయుధ పోరాటంలో తుపాకీ చేతపట్టి పేద ప్రజలను కాపాడిన వీర యోధుడు చిన్నపంగి గోపయ్య. పెన్ పహాడ్ మండలం చీదేళ్ళ గ్రామంలో చిన్నపంగి నరసయ్య దుర్గమ్మలకు ఐదుగురు సంతానంలో మూడో వ్యక్తి చినపంగి గోపయ్య. చిన్నతనంలోనే అడవిలో మెకంతో (చిరుత పులి లాంటి జంతువు) పోరాడి దానిని చంపి గ్రామపంచాయతీ దగ్గర యాప చెట్టుకు కట్టి ప్రజల సందర్శనం ఉంచిన వీరోచితుడు. నిరంకుశమైన రజాకారులు, దొరలు, పటేలు, పట్వారి, కరణం, మునుసుబు, పోలీస్ పటేలా లాంటివారు అరాచకాలు సృష్టిస్తున్న సందర్భంలో



తెలంగాణ సాయుధ పోరాటంలో తుపాకి పెట్టి ముందున్న వ్యక్తి కామ్రేడ్ చినప్పంగి గోపయ్య. చిన్న వయసులో తిరుపతమ్మ గుడిప్రక్కన ఉన్న తుంబై దగ్గర బ్రిటిష్ వాళ్ళు బలవంతంగా టీకాలు వేయిస్తున్న సందర్భంలో బ్రిటీష్ వారిని ఎదిరించిన ధీశాలి గోపయ్య. ఆంధ్ర మహాసభ పిలుపు మేరకు వెలుదండ గ్రామానికి చెందిన మేదరమెట్ల సీతారామయ్య దళంలో పనిచేయడం కోసం కార్యకర్తలను వెతుక్కుంటూ ఆయన చీదేళ్ళకు రావడం జరిగింది. అట్నుంచి అటే తుపాకి సాధన కోసం కర్ర సాము కోసం శిక్షణ కు తీసుకెళ్లడంతో ఆయన పోరాటంలో రాటు తేలాడు .సీతారామయ్య ఆ సందర్భంలోనే రజాకార్లు, దొరలు, భూస్వాములు, పెత్తందారులు సాగిస్తున్న అరాచకాలు ఎదుర్కొనుటకు దళం ఎక్కడకి పిలిపిస్తే అక్కడికి వెళ్లి దాదాపు తన తుపాకి తో 100 మంది రజాకారులను కాల్చి చంపిన వ్యక్తి గోపయ్య. గోపయ్యకు ఐదుగురు సంతానంలో చినపంగి లచ్చయ్య, చినపంగి గురవయ్య, చినపంగి తిరుపతమ్మ, చిన్నపంగి వెంకన్న ,చినపంగి నరసయ్యలు వున్నారు. చిన్న కుమారుడైన చినపంగి నరసయ్య ఉన్నత చదువులు చదివి తండ్రి చూపిన దారిలో ప్రయాణిస్తూ 1998 సంవత్సరం నుండిపార్టీ పూర్తి కాలం కార్యకర్తగా ప్రస్తుతం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడిగా ఆఫీసు కార్యదర్శిగా పనిచేస్తున్నారు. (1978 వ సంవత్సరం నుండి 1983 వ సంవత్సరం వరకు అనగా చిన్నపంగి గోపయ్యని కాంగ్రెస్ ముకాలు హత్య యత్నం చేసినప్పుడు ఏడు, ఎనిమిది సంవత్సరాల వయసు) అలాంటి ఎర్రజెండా నీడలా ఎదిగిన కుటుంబం వారిది. పార్టీ కోసమే సర్వం త్యాగం చేసిన కుటుంబం గోపయ్యది.

నేటి తరానికి ఆదర్శనీయుడు ఉప్పల మల్సూర్



నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఉప్పల మల్సూర్ ఎలాంటి ఆస్తిపాస్తులు కూడగట్టుకోకుండా కుటుంబానికి కూడా దారి చూపకుండా కేవలం ప్రజల సేవకే ఆయన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత కమ్యూనిస్టు నేత ఆదర్శనీయుడు. జిల్లా కేంద్రం సూర్యాపేటకు 24 కిలోమీటర్ల దూరంలో గల మోతే మండలం సిరికొండ గ్రామంలో మల్లయ్య, లచ్చమ్మ దంపతులకు సెప్టెంబర్ 8 -1928లో ఉప్పల మల్సూర్ నిరుపేద మాదిగ కుటుంబంలో పుట్టారు. చిన్నతనం నుండే కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితుడయ్యాడు. బాల్యం నుండే ఆయన మనస్సు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వైపు మళ్లింది. ఈ క్రమంలో వయసుతో పాటు అనుభవం అవగాహన పెంచుకుంటూ యుక్త వయసు వచ్చేసరికి సిపిఐఎం నాయకులు "ఖబర్దార్ వెంకన్న" సారధ్యంలో పనిచేస్తూ పోరాట కాలంలో భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ,బొమ్మగాని ధర్మభిక్షం, మద్దికాయల ఓంకార్, దొడ్డ నర్సయ్య నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, దాతుల రాజారెడ్డి ఇలాంటి నాయకులు పరిచయం కావడంతో పాటు వారి సహచర్యంతో కమ్యూనిస్టుగా రాటుదేలాడు. 1946 నుండి 1951 వరకు ప్రాణాలకు తెగించి పోరాడాడు. తెలంగాణలో తమకు చిక్కిన మల్సూర్ ను నాటి పాలకులు ఈ ప్రాంతానికి దూరంగా రాజామండ్రి సబ్ జైలుకు తరలించారు. పోరాట విరమణ తర్వాత 1951 లో తోటి కామ్రేడ్ లతో కలిసి జైలు నుండి ఆయన విడుదలయ్యారు. అనంతరం 1972 వరకు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1990 లో సిరికొండ సర్పంచ్ గా పని చేశారు. మొత్తంగా 20 సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా ఆయన వ్యక్తిగత స్వార్థం కోసం కుటుంబ ఆర్థిక ఎదుగుదల కోసం ఆలోచించలేదు. చెప్పులు కుట్టుకుంటూ చివరిదశలో పూరి గుడిసెలోనే జనవరి- 13-2000లో తుది శ్వాస విడిచాడు. ఆయన భార్య లచ్చమ్మ కూడా ఆర్థికంగా చితికిపోయి దీన స్థితిలో అనారోగ్యంతో మృతి చెందినది. వీరి కుమారులు నారాయణ ,నరసయ్య అజయ్, కుమార్తె కొమరమ్మ లు ఉన్నారు. అదేవిధంగా రెండవ కుమారుడు నరసయ్య కూలి పనులకు వెళుతున్నాడు. మూడో కుమారుడు అజయ్ (45) అనారోగ్యంతో మృతిచెందాడు. జిల్లా కేంద్రంలో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని బీఆర్ఎస్ నాయకులు చెప్పినప్పటికీ అవి ఏవి అమలుకు నోచుకోలేదు. ఏది ఏమైనప్పటికీ మల్సూర్ జీవితం నేటి తరానికి, రాజకీయ నాయకులకు, ప్రజాప్రతినిధులకు ఆయన జీవితం ఆదర్శం.

కన్న తల్లిదండ్రులకు, భార్యకూ తెలియకుండా బత్తిని పెంటయ్య సాయుధ పోరాటం



మోతె: తెలంగాణ సాయుధ పోరాట సమయంలో నైజాం సర్కార్‌కు, భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో మోతె మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన బత్తిని పెంటయ్య తన తల్లిదండ్రులను, భార్యను వదిలి అండర్ గ్రౌండ్‌కు వెళ్లి సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. ఆయన భార్య తిరుపతమ్మను చాలా రోజులు అత్తగారు చూసి ఇక పెంటయ్య లేడని మృతిచెందాడని భావించి ఆమె పుస్తెలతాడును తీసుకొని పంపిద్దామని అనుకున్నారు. ఉద్యమాలు నిర్వహిస్తున్న నాయకులను వేరు వేయాలని తపనతో ఆనాడు నైజాం ప్రభుత్వం గ్రామాలను చుట్టుముట్టి దొరికిన వారిని దొరికినట్లు పట్టుకున్నారు పెంటయ్య మాత్రం ఆ గ్రామంలో ఒక మూలన ఉన్న పాలి వాళ్ళ ఇంట్లో తలుపు చాటున మూలకు దాచుకున్నట్లు సమాచారం. కమ్యూనిస్టులను వారి వారి హోదాలను బట్టి తుపాకులతో కాల్చి చంపినట్లు సమాచారం. తెలంగాణ సాయుధ పోరాటంలో భీమిరెడ్డి నర్సింహారెడ్డి గ్రామ సమీపంలోని బండమీది చందుపట్ల గ్రామ నివాసి దేవులపల్లి వెంకటేశ్వరరావు రాచకొండ రంగయ్య దళములో ఉంటూ తెలంగాణ ఉద్యమంలో పనిచేశారు. పెంటయ్య నైజాం వ్యతిరేక పోరాటంలో తాను రహస్య జీవితం గడుపుతూ దళాలకు బాంబులు సరఫరా చేసేవారు. ఆ సమయములో పెనుగంచిప్రోలు దగ్గర ఆయన ఒక పీర్ల కొట్టంలో ఉండగా బాంబులతో పోలీసులకు పట్టుబడగా రాజమండ్రి జైలుకు తరలించారు. ఈ సంగతి కుటుంబీకులకు తెలియక పెంటయ్య మరణించాడని భార్య తిరుపతమ్మ గాజులు తీసేసి తల్లి గారి ఇల్లు అయిన ఖమ్మం జిల్లా నాయకన్ గూడెం గ్రామానికి పంపిద్దామని ఆయన కుటుంబం అనుకున్నారు. కాలం గడుస్తున్న సమయంలో పోలీసులు ఆయన వదిలేసినట్లు తెలిసింది. ఆయన సొంత గ్రామమైన రాఘవపురం గ్రామంలో అకాస్మత్తుగా వ్యక్తి కనిపించడంతో కుటుంబీకులు గాలి పీల్చుకున్నారు. ఆయన పెద్ద కుమారుడు బత్తిని వెంకటేశం నవతెలంగాణ విలేకరిగా కొనసాగుతున్నారు. ఆయన 2020 ఆగస్టు 25న కన్నుమూశారు.

ఉద్యమాల ధీరుడు మద్ది కాయల ఓంకార్



ఆత్మకూర్(ఎస్): 22 సంవత్సరాలు అసెంబ్లీలో శాసనసభా పక్ష నేత 14 సంవత్సరాలు అజ్ఞాత జీవితం ఆయన సొంతం. ఆయన అసలు పేరు వెంకురాములు (ఉద్యమంలో పెద్దన్న, రామబ్రహ్మం)గా 1924 మే 12న నల్గొండ జిల్లా సూర్యాపేట తాలూకా ఆత్మకూరు(ఎస్) మండలం ఏపూర్ గ్రామంలో రామయ్య అనంతలక్ష్మి దంపతులకులకు ఆయన జన్మించాడు. జైలులోనే చదువులు ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ నేర్చుకున్నాడు ఆర్య సమాజం ప్రభావంతో స్వాతంత్ర్య ఉద్యమం వైపు మళ్ళాడు. ఆంధ్ర మహాసభ ప్రభావంతో నిజాం నిరంకుశ నిర్బంధ పాలనపై 16 వ ఏటనే వాలంటరీగా చేరాడు. భూమి, బుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో క్రియాశీలకంగా పాత్ర పోషించాడు. 1946 నుండి 52 వరకు అజ్ఞాత జీవితం గడుపుతూనే ప్రజా పోరాటాల్లో అగ్ర భాగాన నిలిచిన యోధుడు. 1944లో లక్ష్మీని వివాహం ఆడాడు. వారికి ఒక కుమారుడు కుమార్తె లక్ష్మీ జైలు జీవితం అనుభవిస్తున్న సమయంలోనే సంవత్సరం దాటని కూతురు చనిపోయింది. 1951లో జైలు నిర్బంధం వల్ల ఆమె ఆరోగ్యం బాగాలేక జైల్లో ఉండడం వైద్య సౌకర్యాలు లేకపోవడంతో లక్ష్మి చనిపోయింది. ఉద్యమంలో ఓంకార్ బి ఎస్ రెడ్డి పరిచయం ఏర్పడింది. 1948వ సంవత్సరంలో ఏపూర్ గ్రామంలో అతనినీ రజాకార్లు వెంబడిస్తే వారి నుండి తప్పించుకొని అజ్ఞాతంలోకి వెళ్ళాడు. ఎన్నికల్లో ఐదు పర్యాయాలు నర్సంపేట నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు. సీపీఐ(ఎం) నుండి మూడుసార్లు ఎన్నికై కొన్ని అనివార్య కారణాల వలన సిపిఎంతో విభేదించి 1984లో ఎంసిపిఐయూ పార్టీ స్థాపించి ఆ పార్టీ నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆరున్నర దశాబ్దాల తన రాజకీయ ప్రస్థానంలో అలుపెరుగని పోరాట యోధుడిగా విరామ మెరుగని యోధుడిగా కమ్యూనిస్టు కత్తిపోట్లకు బాంబు దాడులు తుపాకీ తూటాలు సైతం ఓంకార్ కు తలవంచి సెల్యూట్ చేశాయి. కానీ షుగర్ మూత్రపిండాల వ్యాధులతో 2008 అక్టోబర్ 17న మరణించాడు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
మంగళవారం సెప్టెంబర్ 17, 2024 www.navatelangana.com

రూ.54,116 పలికిన లడ్డూ ధర

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామం రెడ్డివాడలో వినాయకుని లడ్డూవేలం పాట ఆదివారం రాత్రి నిర్వహించారు.వేలంలో మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి రూ.54116కు లడ్డూను కేవసం చేసుకున్నారు.కమిటీ సభ్యులు మహేం దర్‌రెడ్డిని శాలువాతో సన్మానించి లడ్డూ అందజేశారు.ఈ



సందర్భంగా పలువురు మాట్లాడుతూ 30ఏండ్లుగా ఇక్కడ వినాయ కున్ని పెడుతున్నామన్నారు.లడ్డూను వేలంలో దక్కించుకున్న వారి కోరికలు నెరవేరు తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాటాలు ఉధృతం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు పిలుపునిచ్చారు.సోమవారం, యాదగిరిగుట్ట మండలం కాచారం, గౌరాయపల్లి సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభలు దుంపల మధుసూదన్ రెడ్డి, పసునూరి అశోక్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారం కోసం పోరాటాలు ఉధృతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి, దుంపల రామిరెడ్డి, వంటేరు పెంటారెడ్డి, నాలపట్ల శంకర్, దుంపల రజిత, ఇంజలింగం, బబ్బురి శ్రీనివాస్, వడ్లకొండ భిక్షపతి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



బాంచన్ దొర..అన్నోళ్లే బందూకులు పట్టారు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం





బాంచన్ నీ కాల్మొక్త దొర అన్నవారే కన్నెర్ర చేసి కాలర్ పట్టి ఖబర్దార్ అని తిరగబడే స్థాయికి ఈ ప్రాంతం ప్రజా ఉద్యమాలకు ఊతమిచ్చింది.ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగం వల్ల పరాయి పాలనకు తెరపడింది.1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రజలకు మాత్రం రాలేదు.1948 సెప్టెంబర్ 17న తెలంగాణ సంస్థానం విలీనమైంది. అంతకు ముందు తెలంగాణలో ఆరాచకం, బానిసత్వం పెచ్చు మీరింది.బ్రిటీష్ తెల్లదొరలు దేశాన్ని వదిలి వెళ్ళినా వారి పాలనలో హైదరాబాద్ సంస్థానాన్ని ఏలిన నైజాములు మాత్రం వెళ్లకుండా స్వతంత్రుడనని ప్రకటించుకున్నారు.నైజాం నవాబులు హైదరాబాద్ సంస్థానాన్ని తన గుప్పిట్లో పెట్టుకుని తెలంగాణ ప్రజలను పీడించ సాగారు.అతని తొత్తులైన దేశ్ పాండే,సర్ దేశ్ ముఖ్,జాగిర్దారులు చేసిన దౌర్జన్యాలకు ప్రజలు బెంబేలెత్తిపోయారు. ధన,మాన,ప్రాణాలను కోల్పోయారు.ఎదురు తిరిగిన వారిని పిట్టలు కాల్చినట్టు కాల్చేవారు.నైజాం నవాబు ఉద్యోగులు పోలీసులకు, రజాకార్లకు తోడై ప్రజల రక్తాన్ని జలగల్లా పీల్చి పిప్పి చేశారు.

రజాకార్ల దమనకాండ

భారత యూనియన్‌లో హైదరాబాదును విలీనం చేయడానికి నసేమిరా అంగీకరించని నిజాంనవాబుల పాలనలో రైతులు, పాలేర్లు,కూలీలు,ప్రజలు బానిసలయ్యారు. రైతులకు అవసరమైన సమయంలో అప్పులు ఇచ్చి దానికి వడ్డీ,చక్రవడ్డీ కలిపి వసూలు చేసేవారు.ఇదేమని ప్రశ్నిస్తే వారిని చిత్రహింసలు పెట్టేవారు.మహిళలపై అత్యాచారాలు చేసేవారు.ప్రతిఘటించిన వారిని నిట్ట నిలువునా కాల్చి చంపేవారు. భువనగిరి తాలూకా నుండి జమిందార్ ఖాజాపాషా రజాకార్ల సాయంతో గ్రామాలను ముట్టడించి దోచుకోవడం ప్రారంభించారు.వేలాది ఎకరాల భూమిని ఆక్రమించుకున్నాడు.బీబీనగర్ గ్రామాన్ని పూర్తిగా దోచుకున్నాడు.ఎదురు తిరిగిన ఎందరినో చంపాడు.అనంతరం ఆ గ్రామాన్ని అగ్నికిఆహుతి చేశాడు.నైజాం పాలకుల దమనకాండకు విసుగెత్తిన తెలంగాణ ప్రజలు తిరగబడ్డారు.అనగదొక్కబడిన రైతన్న సేద్యం వదిలి సాయుధుడయ్యాడు.

ఈ దశలోనే కమ్యూనిస్టులు ప్రజలపై జరుగుతున్న దాడులను దౌర్జన్యాలను ఎదుర్కొనేందుకు ప్రజా ఉద్యమాలను ప్రారంభించారు.ప్రతిపల్లెలో తిరిగి వల్లె సుద్దుల ద్వారా ప్రజలను సమరోన్ముఖులను చేశారు.గెరిల్లా దళాలను ఏర్పాటు చేశారు.నిజాం దళాలపై తిరగబడ్డారు. నిజాం దళాలు గుర్రాలపై గ్రామాలకు వస్తుండగానే మహిళలు కళ్లల్లో కారం చల్లేవారు.రోకలితో కొట్టేవారు.ఆయుధాలు లేని ప్రజలు వడిసెల రాళ్లతో గురి చూసి కొట్టేవారు.రజాకార్లను ఎదుర్కొనడానికి ప్రజలు ఆయుధాలను పట్టుకోవడం తప్పలేదు. ఆయుధాల కోసం యాదగిరిగుట్టపరిధిలోని వంగపల్లి రైల్వేస్టేషన్‌పై, మామిళ్లగూడెం పోలీస్‌స్టేషన్‌పై దాడి చేసి ఆయుధాలను సమ కూర్చుకున్నారు. అడ్డగూడూరు,బిక్కపల్లి మామిడి తోటలోని క్యాంపు లపై దాడి చేశారు.

స్థావరాలుగా రాచకొండ గుట్టలు

తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటదళాలకు రాచకొండ గుట్టలు స్థావరాలగా ఉండేవి.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రజాకార్లపై దాడి జరిపిన సాయుధ గెరిల్లా దళాలు రాచకొండ గుట్టల్లోనే తల దాచుకునేవారు.రాచకొండగుట్టలోని పెండ్లికొండ గుట్టపై కే. కృష్ణమూర్తి పెళ్లి జరిగినందున ఆగుటకు పెండ్లికొండ అనే పేరు వచ్చింది.అప్పటి కమ్యూనిస్టు నాయకుడు బొమ్మగాని ధర్మ బిక్షం ఆధ్వర్యంలో రాచకొండలోని నెల్లాంపహడ్ ప్రాంతంలో పేదలు వందలాది ఎకరాల భూమిలో ఎర్రజెండాలు పాతి భూమి ఆక్రమించుకున్నారు.మండలంలోని పుట్టపాకకేంద్రంగా నరహంతక రజాకార్లమూకలు సాగించిన ఆరాచకాలను కమ్యూనిస్టు దళాలు ప్రతిఘటించాయి.ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు నాయకులైన నంద్యాల శ్రీనివాస్ రెడ్డి,ఎలమంద,జంగారెడ్డి నాయకత్వంలో పుట్టపాకలో నిర్వహించిన వందలాదిమంది రజాకార్ల క్యాంపుపై దాడి చేశారు.రజాకార్లను అదే ఇంట్లో బంధించి నిప్పంటించారు.ఈ చర్య రజాకార్లలో తీవ్రభయాన్ని పుట్టించింది.ప్రజలకు ఆత్మస్థైర్యాన్ని నింపింది.వాయుల్లపల్లి గ్రామంలో జరుగుతున్న రజాకార్ల ఆగడాలను మట్టు పెట్టేందుకు కమ్యూనిస్టు దళాలు వ్యూహం పన్నాయి.వాయిలపెళ్లి గ్రామాన్ని లూటి చేసేందుకు వచ్చిన రజాకార్ల గుంపుపై కమ్యూనిస్టు దళం దాడి చేసి కొంతమంది రజాకార్లను చంపింది.రజాకార్ల తొత్తు అయిన జబ్బార్ అనే అహంకారి గుమల్యాపురంను కేంద్రంగా చేసుకొని కల్లు దుకాణం ఏర్పాటు చేసి ఈ ప్రాంత మహిళలపై అత్యాచారాలకు ఒడిగట్టి వెట్టిచాకిరి చేయించడం నచ్చని గుడిమల్యాపురం గ్రామానికి చెందిన మన్నె భక్కారెడ్డి సాయుధదళంలో చేరారు.జబ్బార్‌పై ప్రజలు, మహిళలు, వ్యవసాయ కార్మికులు ఎదురు తిరగాలని గోడల మీద రాతలు రాయించారు.దళం సాయంతో జబ్బార్ కల్లు దుకాణం ధ్వంసం చేశారు. గుండ్రాంపల్లిని కేంద్రంగా చేసుకొని నారాయణపురం,మునుగోడు, చండూర్ ప్రాంతాల్లో ప్రజాకంఠకునిగా మారిన పాశం పుల్లారెడ్డిని కమ్యూనిస్టులు హతమార్చి మునుగోడు మండలం కొంపెల్లి గ్రామంలో ఖననం చేశారు.ఒకరోజు రాచకొండ గుట్టల్లో సమావేశమైన సాయుధ దళాలకు అన్నం పెట్టిన వాడే ద్రోహం తలపెట్టాడు. రాచకొండలో కమ్యూనిస్టు సాయుధ దళం సమావేశమైనట్టు యూనియన్ మిలిటరీ సైన్యానికి సమాచార మిచ్చాడు.దీంతో యూనియన్ మిలటరీసైన్యం రాచకొండ గుట్టలను చుట్టుముట్టింది.అప్పటి సాయుధ గెరిల్లా యోధులైన గుత్తా సీతారాంరెడ్డి,డాక్టర్ రాజ బహదూర్,పైళ్ల రామచంద్రారెడ్డి,కే. కృష్ణమూర్తి లు సైన్యం చేతికి చిక్కారు.వారిని నెల రోజులపాటు పలు చిత్రహింసలకు గురి చేశారు.గుత్తా సీతారాంరెడ్డి, పైళ్ల రామచంద్రారెడ్డిలను రాచకొండ గుట్టల్లోకి తీసుకుపోయి కాల్చి చంపారు.గుత్తా సీతారామరెడ్డి జ్ఞాపకార్థం పుట్టపాకలో స్మారక స్థూపం నిర్మించారు.ఈ స్థూపం వద్ద సీపీఐ(ఎం) నాయకులు ప్రతి సంవత్సరం జెండా ఎగురవేసి అమరుల జ్ఞాపకార్థం సంస్మరణ సభ జరుపుతారు.

కళాకారుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కళాకారుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఆలేరు మండలకేంద్రంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆలేరు మండలం శారాజిపేట ఇతర గ్రామాల కళాకారులు, మహిళా కోలాట కళాకారులు ప్రదర్శన నిర్వహించారు. అర్హులైన పేద కళాకారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, అర్హులైన పేద కళాకారులకు వృద్ధాప్యంలో కళాకారులకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని, కళాకారులందరికీ వడ్డీలేని రుణాలు ఇవ్వాలని కళాకారులు నినాదాలు చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీ లక్ష్మీనరసింహస్వామి యాదగిరిగుట్టపై జరిగే బ్రహ్మోత్సవాలకు అవకాశం కల్పించాలని కోరారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెక్క వెంకటేష్‌కళాకారులకు ట్రైన్ పాస్ ఫ్రీ ఉండాలని కళకళ గుర్తించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కోలాట కళాకారుల మహిళా నాయకులు ఎలేంద్ర, అండాలు, నరసమ్మ, శ్రావణి ,అండాలు, కవిత, ఉమా ,పాతమ్మ, కత్తి రేణుక,కంటి మహేశ్వరి, ఉపేంద్ర, విజయ,అనిత,లక్ష్మి ,రాణి, నర్సమ్మ, రేణుక అండాలు తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలు

- చౌటుప్పల్ ఏసీపీ పి.మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలని చౌటుప్పల్ ఏసీపీ పి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ పట్టణంలో నవచేతన సంచార పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఒక మంచి పుస్తకం పది మంది స్నేహితులతో సమానమన్నారు. ఎంతో మంది మేధావులు తమ విజ్ఞానాన్ని పుస్తక రూపంలో విడుదల చేస్తారని చెప్పారు.ప్రతి ఊరిలో గ్రంథాలయం, ప్రతి ఇంట్లో పుస్తకాలు ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ విజ్ఞానం కోసం మంచి పుస్తకాలను చదివే అలవాటును అలవర్చుకోవాలని సూచించారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కో మంచి పుస్తకం కొనుక్కో అని పెద్దలు చెప్పిన మాటను గుర్తుచేశారు. పుస్తకాలు లేని ఇళ్ల కిటికీలు లేని గృహం లాంటిదన్నారు. చిన్నతనం నుండే పుస్తక పఠనం అలవాటు చేయడం వల్ల భాషా నైపుణ్యం, విజ్ఞానం పెరుగుతుందని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలు, యువత, మహిళలు, పెద్దలకు విజ్ఞానాన్ని, వినోదాన్ని అందించే అన్ని రకాల పుస్తకాలను గ్రామస్థాయిలోకి తీసుకువచ్చినందుకు నవచేతన పబ్లిషింగ్ హౌస్ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ ఇన్‌స్పెక్టర్ మన్మథకుమార్, నాయకులు బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్‌రెడ్డి, పొట్ట సత్యం, కలకొండ సంజీవ, కొండూరు విప్లవ్, రామలింగం, రాములు, నర్సింహ, రెహమాన్, భాస్కర్, నవచేతన సంచార పుస్తకాలయం ఇన్‌చార్జి సుధాకర్, సిబ్బంది స్వామి, శివ పాల్గొన్నారు.



100 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలని వినతి

నవతెలంగాణ-రామన్నపేట



50, 60 ఏండ్లుగా ఐదు మండలాల పేద ప్రజలకు వైద్య సేవలందిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రికి నూతన భవనం నిర్మించడానికి వంద పడకల ఏరియాస్పత్రిగా అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల నాయకులు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజా నర్సింహకు సోమవారం హైదరాబాదులో ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకొని వినతి పత్రం అందజేశారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి రాజనర్సింహ వెంటనే వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్‌తో సెల్‌ఫోన్‌లో మాట్లాడి వెంటనే రామన్నపేట ప్రభుత్వాస్పత్రిని వంద పడకల ఏరియాస్పత్రిగా మార్చడంతో పాటు నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని ఆయన ఆదేశించారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రాజకీయ లబ్ధికోసం, ఓట్ల కోసం ఆర్భాటంగా ఆస్పత్రి భవనానికి శంకుస్థాపన చేశారని, ఎలాంటి నిధులు మంజూరు కాలేదని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లగా రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తుందని మంత్రి తెలిపారన్నారు.వినతిపత్రం అంద జేసిన వారిలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజారెడ్డి, గోదాసుపృథ్వీరాజ్, మాజీ ఎంపీటీసీలు తిమ్మాపురం మహేం దర్‌రెడ్డి, మహమ్మ ద్‌రెహన్, నాయకులు ఎండిఅక్రమ్, నోముల ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

మతోన్మాద రాజకీయాలను తిప్పికొడుదాం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం


తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో మతోన్మాద రాజకీయాలను తిప్పికొట్టాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు.సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని జనగాం గ్రామంలో బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహం నుండి రాచకొండ గుట్టల్లో దేవునిగుండ్ల వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.నైజాం సైన్యాల దాడిలో సీతారాంరెడ్డి, రాం చంద్రారెడ్డిని చంపి బహదూర్ గౌర్‌ను అరెస్ట్ చేసిన ప్రాంతంలో ఎర్రజెండా ఎగురవేశారు. రైతాంగ సాయుధ పోరాటాన్ని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా జరపాలన్నారు. అమరుల జీవిత చరిత్రలను పాఠ్యాంశాలుగా చేర్చాలని డిమాండ్ చేశారు.చరిత్రను వక్రీకరిస్తున్న మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కప్పల నర్సింహ, మంచాల జంగయ్య, మంచాల సైదులు, కొండూరుస్వామి, బైకనిరాజు, శెనిగల జంగయ్య, మోత్యా, కొండూరియాదయ్య, తండ యాదయ్య పాల్గొన్నారు.



సీతారాం ఏచూరికి ఘననివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలో సోమవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) పార్టీ పోరాటయోధుడు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి కి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ సీతారాం ఏచూరిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా ఉద్యమంలో ముందుకు సాగుదామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చెన్న రాజేష్, పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్, జిల్లా కమిటీ సభ్యులు వడ్డెమాను విప్లవకుమార్, మాదాని నవీన్, యాటసందీప్, ఆలేటి రాము, ఎండి అఖిల్, యాసారవుప్రసాద్, గాడిపల్లి ప్రశాంత్, దండు నాగరాజు, మంగళపల్లి శివకుమార్, ఎండి బాబా నూరుద్దీన్, ఆర్.వినయ్, సన్ని, భాస్కర్ పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శిగా ఇంజలింగం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లి సోమవారం సీపీఐ(ఎం) గౌరాయపల్లి శాఖ కార్యదర్శిగా ఇంజలింగం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు.మహాసభలో పార్టీ సభ్యులందరూ ఇంజలింగంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గణపతికి ఘనంగా వీడ్కోలు

- భారీ భద్రత
- భువనగిరి పెద్ద చెరువులో నిమజ్జనం
- డప్పు చప్పుళ్లు, ఆటాపాటలో శోభాయాత్ర

నవతెలంగాణ-భువనగిరి





నవరాత్రులు పూజలందుకున్న గణపతికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. సోమవారం జిల్లాకేంద్రంతో పాటు పలు గ్రామాలలో నిమజ్జన శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, పాటలు, నృత్యాలతో, గణేష్ పప్పా మోరియా, జై బోలో గణేష్ అంటూ శోభయాత్ర కొనసాగింది. నిమజ్జనం సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీభద్రతా చర్యలు చేపట్టారు.అందులో భాగంగా పికెటింగ్ లు ఏర్పాటు చేశారు. హనుమాన్‌వాడ, బజరంగ్ వ్యాయామశాల, ఆర్‌బీనగర్ ఉప్పలమ్మ గుడి, ఇతర మండపాల వద్ద ఏర్పాటుచేసిన భారీ విగ్రహాలను క్రేన్ సహాయంతో వాహనం మీదికి తరలించారు. లడ్డూ వేలం రూ.లక్షల్లో ధర పలికింది.డప్పు, డోల్, మార్ఫా ,డీజే చప్పుళ్ళు (ముంబాయి షేర్ బ్యాండ్, ప్యాడ్ బ్యాండ్) పురాణహాస్య , వేషాలు, నృత్యాలు, కోలాటం ఆర్కెస్ట్రా పాటలతో పాటు పెద్ద ఎత్తున బాణసంచాతో ఊరేగింపులు చేశారు. సోమవారం ఉదయం నుండి మంగళవారం తెల్లవారుజాము వరకు నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. నీటిపారుదల శాఖ, పురపాలక సంఘం, విద్యుత్ శాఖ, మత్స్య శాఖ, రెవెన్యూ శాఖల తో పాటు పోలీస్ శాఖ సంబంధిత సిబ్బంది సమన్వయంతో నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించారు. భువనగిరి పెద్ద చెరువు, తీనేం చెరువు, యాదినేని చెరువు, రాయగిరి చెరువు వద్ద ప్రత్యేకమైన దీపాలు క్రేన్లు ఏర్పాటు చేశారు.

పటిష్టమైన భద్రత

రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు

నిమజ్జనం సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు.ముందస్తుగా లిక్కర్ షాపులను మూసివేశారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు,డీసీపీ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లను, నిమజ్జనం పర్యవేక్షణ చేశారుసీసీ కెమెరాలతో పాటు మొబైల్ వెహికల్ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా పెట్టారు. స్థానిక పోలీసు సిబ్బందితోపాటు, స్పెషల్ ఫోర్సు, ట్రాఫిక్‌కు ఎస్ఓటీ పోలీసులతో ప్రత్యేకమైన నిమజ్జన ఊరేగింపునకు చర్యలు చేపట్టారు. వాహనాలను రాయగిరి నుండి హైదరాబాదుకు బైపాస్ ద్వారా రూటు మార్చారు.

గ్రామపంచాయతీలకు నిధులను కేటాయించి ఆదుకోవాలి

నవతెలంగాణ-వలిగొండ

ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులను కేటాయించి ఆదుకోవాలని టీపీఎస్ఎఫ్ సంఘం నాయకులు వీసం మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నవతెలంగాణతో మాట్లాడుతూ ఫిబ్రవరి 2 నుంచి గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారుల పరిపాలనలో క్షేత్ర స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ఆర్థికంగా, మానసికంగా అనేక కష్టాలు పడుతూ గ్రామపంచాయతీలలో పరిపాలనను అందిస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఇదిలా ఉంటే గ్రామపంచాయతీ అకౌంట్ లలో డబ్బులు లేక పంచాయతీ కార్యదర్శులు అప్పులు చేసి వడ్డీలకు డబ్బులు తెచ్చి జిల్లాలో 421 గ్రామపంచాయతీలను నడుపుతున్నారన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్ల నిధులనుని విడుదల చేసి కార్యదర్శులను ఆర్థిక కష్టాలనుంచి విముక్తి కలిగించాలని డిమాండ్ చేశారు.

అన్నప్రసాద వితరణ

నవతెలంగాణ-రాజపేట

శ్రీ వినాయక చవితి దశమరాత్రోత్సవాలలో భాగంగా రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో శాంతినగర్ హైస్కూల్ వెనుకభాగంలో లోక శ్రీనివాస్ ఇంటి గణేష్ మండపం వద్ద ఆదివారం శ్రీ గణపతి పూజ మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. లోక నారాయణ - లోకకృష్ణబాయిల జ్ఞాపకార్థం వారి కుమారుడు, అన్న ప్రసాదదాత లోక పాండురంగం లోక దేవికలు మహా అన్నప్రసాదం వితరణ కార్యక్రమం అతి వైభవంగా జరిపించారు.శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ వారు అన్నప్రసాదం దాత కుటుంబాన్ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల పోరాటంతోనే తెలంగాణకు విముక్తి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

తెలంగాణ ప్రాంతంలో దొరలు భూస్వాములు నైజాం ప్రభుత్వం చేస్తున్న దోపిడీ అణచివేత కు వ్యతిరేకంగా సాగిన మహత్తరమైన పోరాటంలో కమ్యూనిస్టులు నిజాం నవాబు నుంచి విముక్తి కల్పించిన ఘనత కమ్యూనిస్టుల దేనని తెలంగాణ రైతంగ సాయుధ పోరాట గూడూరు అంజిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకి విముక్తి కోసం రైతాంగ సాగిన సాయుధ పోరాటాని హిందూ ముస్లిముల పోరాటంగా మల్చడానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్‌శక్తులు యత్నిస్తున్నాయని, అలాంటి అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా రావినారాయణరెడ్డి, మరి కొంతమంది నాయకులు ఇచ్చిన పిలుపుతో పల్లెపల్లెనా ప్రజలు ఆయుధాలు లేకున్నా కత్తులు గొడ్డళ్లు బరిసెలు చేతికందిన ఆయుధాలతోనే పోరాడి అనేకమంది నేలకొరిగారని గుర్తు చేశారు.మహోత్తరమైన సాయుధ పోరాట చరిత్రను భావితరాలకు అందించేందుకు ఊరూరా సభలు సమావేశాలు నిర్వహించి పోరాటానికి సంబంధం లేని పాలకులు నేడు విమోచన విలీనం సమైక్యత పేరుతో వారోత్సవాలు జరపడం సిగ్గుచేటు ఏదేమైనా అమరుల త్యాగాలను గుర్తు చేసి వారోత్సవాలు నిర్వహించాలని అన్నారు కేంద్ర రాష్ట్రంలో అధికారంలో ఎవరు ఉన్న ప్రజల పక్షాన నిలబడి పోరాడింది ఎర్రజెండా అన్నారు.

ఎర్రఉపాళి విగ్రహ ప్రతిష్ఠాపన భూమిపూజ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలో సోమవారం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జంబూద్వీప ఆదికవి, బహుజన పాటల రచయిత ఎర్ర ఉపాళి విగ్రహ ప్రతిష్టాపన భూమిపూజ మండల కేంద్రంలో సోమవారం పలువురు హాజరై నిర్వహించారు.అనంతరం కరపత్రం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బైరపాక స్వామి, జేరిపోతుల పరుశరాములు, కౌన్సిలర్లు సంగు భూపతి, కందుల శ్రీకాంత్, కందుల శంకర్, మోత్కూర్ ఐలయ్య, కందుల రామస్, బాకీ ఆనందం, ఎర్రసూర్య , బడుగు జహంగీర్, కామిటికారి కృష్ణ, వల్లెపు ఉప్పలయ్య, మోతె మైసయ్య, శాగంటి కృష్ణ, సంగి స్వామి, బైరపాక నాగరాజు, ముద్దెపాక రత్నాకర్ ఉప్పలిరాజు, తిలక్, బోడ శ్రీకాంత్, పర్రె రమేష్, కర్రె అజయ్, విక్రమ్, అఖిల్, బోడ నరేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

నేడు పోరాటకేంద్రాల సందర్శన

నవతెలంగాణ-వలిగొండ

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం సీపీఐ(ఎం) జిల్లా నాయకత్వం పోరాట కేంద్రాలైన పులిగిల్ల సుంకిశాల గ్రామాలను సందర్శించడానికి రానున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి సిరిపంగి స్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి గ్రామ కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు హాజరుకావాలని కోరారు

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలపరిధిలోని అరూర్‌కు చెందిన పుర్మ శ్రీనివాస్ అనారోగ్యంతో మృతిచెందడంతో వారి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు వాకిటి అనంతరెడ్డి రూ.5 వేలు, కోడితాల కర్ణాకర్ రూ.3వేల ఆర్థికసాయం అందజేశారు.మండలంలోని మొగిలిపాకకు చెందిన సయ్యద్ సైదులు అనారోగ్యంతో బాధపడుతుండగా వారికి అదే గ్రామానికి చెందిన బీర్ఎస్ నాయకులు ముద్దసాని కిరణ్‌రెడ్డి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బుర్ర నర్సింహ, సుక్క ముత్యాలు, దామెర అంజయ్య, పరమేష్, ఎట్టయ్య,భిక్షపతి, రమేశ్, విష్ణుచారి, ఖాశీం, మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

మహిళలను కించపర్చే విధంగా మాట్లాడిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్,కాంగ్రెస్ నాయకులు రామిడి రాంరెడ్డి అన్నారు.సోమవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇటు మహిళలను, అటు ఎమ్మెల్యే అరికెపూడిగాంధీని కించపరిచే విధంగా ఉన్నాయన్నారు.మహిళలంటే చేతకాని వాళ్లు అని కౌశిక్‌రెడ్డి ఉద్దేశంలా ఉందన్నారు. మహిళలను కించపరిచేవిధంగా మాట్లాడడంతో పాటు చర్చకు వస్తా సవాల్ చేసి దాక్కుని బీఆర్ఎస్ గూండాలతో ఎమ్మెల్యే గాంధీపై దాడికి పూనుకున్న కౌశిక్‌రెడ్డిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు.అందులో భాగంగానే బీఆర్ఎస్‌లో కౌశిక్‌రెడ్డి చేరలేదా అని ప్రశ్నించారు.

నేడు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉత్సవాలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సెప్టెంబర్ 17 వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉత్సవాలు, విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు అన్నారు. మండలకేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం డి జాంగిర్ నాయకత్వం లో మండలంలోని గుండ్లగూడం, పటేల్ గూడెం గ్రామాలలో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు నివాళులర్పిస్తామన్నారు. జిల్లా నాయకత్వంలో సెప్టెంబర్ 17న ఆటో ఉత్సవాలు 9:30గం - రేణికుంట, రాజపేట మండలం,10:30గం - కాచారం యదగిరి గుట్ట మండలం ,11:30గం ఆలేరు మండలం గుండ్లగూడం , పటేల్ గూడెం,1గం - పులిగిల్ల మ.2గం - సుంకిశాల(భోజనం),సా.4గం - నాగిరెడ్డిపల్లి,సా. 5గం - బ్రాహ్మణపల్లి,సా. 6గం - వెంకిర్యాల (భోజనం) నిర్వహించబడుతుందన్నారు.కేంద్రాల వద్ద మండల పార్టీ క్యాడర్ ను, అమరుల కుటుంబాలను సమీకరించాలని కోరారు.

గురుకుల బాలికల పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షునిగా మోత్కూర్ ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండల గురుకుల బాలికల పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షునిగా మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన మోత్కూరు ఐలయ్య ఎన్నిక య్యారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నిక అయిన మోతే మైసయ్యను, ఆలేరు గురుకుల బాలికల పాఠశాల విద్యాకమిటీ అధ్యక్షుడి గా ఎన్నిక అయినా మోత్కూరి ఐలయ్యలను గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్ర మంలో గంధమల అశోక్, ఆరెప్రశాంత్, దుడాల రమేష్, గుర్రాలబాలకృష్ణ, చాడరాజు, మామిడాల కిరణ్, మామిడాలసాగర్, నమిలెరాజయ్య, కంపరాజు వేంకటేశ్వరరాజు, మామిడాల జెన్నయ్యగౌడ సిద్ధిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట సోమవారం ఇటీవల సుంచు సురేష్ తల్లి సుంచు సిద్ధమ్మ మరణించారు.ఆ కుటుంబాన్ని గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్ అధ్వర్యంలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతురాలి కుటుంబానికి కళ్లెం విజయ జహంగీర్ తన స్వంత నిధులతో రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షులు ఎండి యాకూబ్‌అలీ, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి.యాకూబ్, మిల్క్ చైర్మెన్ ఎర్రగుంట కిష్టయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సింగం ఎల్లయ్య, ఒగ్గు కిషన్, గొట్టిపర్తి బాలరాజు (చిన్న), బర్ల భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | సెప్టెంబర్ 17, 2024 | www.navatelangana.com

నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తులు గడువు పొడిగింపు

నవతెలంగాణ-పెద్దవూర

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం చలకుర్తి క్యాంపు నందు ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో 2025- 26విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశము కొరకు ప్రవేశ ఎంపిక పరీక్షకు హాజరయ్యేందుకు ఆన్ లైన్లో దరఖాస్తు గడువును పరిపాలనా కారణాల రీత్యా ఈనెల 23 వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ ఆర్ నాగభూషణం సోమవారం తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ప్రభుత్వ, లేదా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. నవోదయలో ఆరవ తరగతి ప్రవేశం కోరేటటువంటి అభ్యర్థులు ప్రస్తుతం ఐదో తరగతి (2024-25)ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే చదువుతూ వుండి, అభ్యర్థుల తల్లిదండ్రుల నివాసము ఉమ్మడి నల్గొండ జిల్లాలోనిదై ఉండాలని ఆయన అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ ద్వారా లేదా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్ లైన్ లో ఉచితంగానే దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకు గాను ప్రధానోపాధ్యాయుడి సంతకంతో కూడిన ధ్రువపత్రం,ఫోటోతో దరఖాస్తును ఆన్లైన్లో సమర్పించవచ్చని తెలిపారు.

కాంగ్రెస్ మండలాధ్యక్షునిగా శ్రీనునాయక్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



కాంగ్రెస్ నారాయణపురం మండల కమిటీ అధ్యక్షులుగా డాకు తండాకు చెందిన కరంటోత్ శ్రీనునాయక్ ఎన్నికయ్యారు. మండలకేంద్రంలో సోమవారం ఆయనకు ఎన్నిక పత్రాన్ని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అందజేశారు.మండల ప్రధాన కార్యదర్శిగా ఏపూరు సతీష్,జిల్లా ఉపాధ్యక్షులుగా మందుగుల బాలకృష్ణ,ప్రధాన కార్యదర్శిగా గుత్తా ఉమాదేవి ప్రేమచందర్‌రెడ్డి, కరంటోత్ భిక్షపతినాయక్, ముద్దంగుల నర్సింహ, నోములమాధవరెడ్డి ఎన్నికయ్యారు.

స్వచ్ఛ బాటలో పల్లెలు

- నేటి నుండి స్వేచ్ఛాత హీ సేవ కార్యక్రమాలు
- జిల్లాలో 868 గ్రామపంచాయతీ
- 12.23 లక్షల జనాభా
- మొదటిరోజు అమ్మకోసం మొక్క కార్యక్రమం
- మంత్రి కోమటిరెడ్డి చేత ప్రారంభించాలని అధికారుల సన్నాహాలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు.. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం ప్రగతి సాధిస్తుంది. అవి ఆరోగ్యంగా ఉంటేనే దేశం కూడా సౌభాగ్యంగా ఉంటుందనే మహాత్ముడి కలలను నిజం చేసేందుకు ప్రధాని మోదీ స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో గతే డాది స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని ఈనెల 17 నుంచి అక్టోబరు 2 వరకు గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తారు. నల్లగొండ జిల్లాల్లో మంగళవారం నుంచి ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. పల్లెల్లో పారిశుద్ధ్యం మెరుగుపరిచి స్వచ్ఛ గ్రామాలుగా మార్చాలనే సంకల్పంతో అధికారులు ముందుకు సాగుతున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ఆదేశాలు జారీ అయ్యాయి. కార్యక్రమంలో మొదటిది అమ్మ కోసం మొక్కను నాటే కార్యక్రమం.ఈ కార్యక్రమాన్ని నేడు రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేత ప్రారంభించాలని అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

వ్యాధుల కట్టడికి అవకాశం...

గ్రామాల్లో పారిశుద్ధ్యం బాగుంటేనే ప్రజలు ఆరో గ్యంగా ఉంటారు. అది లోపిస్తే జనం అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంది. ఇప్పటికే జిల్లాలో డెంగీ, మలేరియా, విషజ్వ రాలు విజృంభించి ప్రజలు ఆసుపత్రుల్లో చేరుతున్నారు. ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంతో మేలు జరిగే అవకాశం ఉంది. దీన్ని



విజయవంతం చేసేందుకు అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. కాగా నల్లగొండ జిల్లాలో 868 గ్రామపంచాయతీలు ఉండగా 2011 జనాభా లెక్కల ప్రకారం సుమారు 12.23 లక్షలకు పైగా గ్రామీణ జనాభా ఉంది.

మూడు శాఖలు కలిసి....

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా పంచాయతీ, జిల్లా పరిషత్ కార్యాలయ మూడు కలిసి పనిచేస్తాయి. డీఆర్డీఏ పీడీ, జిల్లా పరిషత్ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారి ముగ్గురు అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, కార్యక్రమాన్ని పర్యవేక్షించనున్నారు.

రోజువారిగా కార్యక్రమాలు...

17న గ్రామాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమం. కార్యక్రమంలో భాగంగా అమ్మకోసం మొక్క నాటడం ఉంటుంది. అదేవిధంగా మరుగుదొడ్ల మంజూరు, కమ్యూనిటీ. శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాల ప్రారంభం. 18న పాఠశాలల్లో పారిశుద్ధ్యంపై అవగాహన విద్యార్థులకు పోటీల నిర్వహణ. 19న పాఠశాలలు, అంగన్వాడీలు, ఆరోగ్య కేంద్రాలు, పబ్లిక్ ప్రదేశాల్లో శ్రమదానం.20న ఇంటింటికి వెళ్లి దోమల నివారణ చర్యలు చేపట్టాలి. గుర్తించిన గృహాల్లో మరుగుదొడ్లనిర్మాణాలు ప్రారంభించాలి.21న నీటి క్లోరినేషన్, మంచినీటి ట్యాంకులు శుభ్రపరచడం వంటివి చేపట్టాలి.23న స్వచ్ఛ సాంస్కృతిక కార్యక్రమాలు.24న గ్రామాల్లోని మురుగు కాలువల్లో చెత్త తొలగింపు, కమ్యూనిటీ ఇంకుడుగుం తల నిర్మాణాల ప్రారంభం.

25న తడి, పొడి చెత్తపై అవగాహన.26న గ్రామ పరిసరాల్లో శ్రమదానం.27న ఇంటింటికి వెళ్లి ఫాగింగ్, బ్లీచింగ్ చల్లే కార్యక్రమాలు.28న ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన. దుకాణ యజమానులతో సమావేశం, పర్యావరణ హిత వస్తువుల ప్రదర్శన, మహిళా ఆరోగ్యం, ఎంహెచ్ఎంపై అవగాహన, ఎస్ యు పి పైన హెూటల్లకు నోటీసుల జారీ, స్టీలు గ్లాసులు, ప్లేట్లు వాడేటట్లు అవగాహన. 30న అన్ని మండల కేంద్రాలు, ఉపకేంద్రాల్లో పారి శుద్ధ్య సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు, మందుల పంపిణీ.అక్టోబరు1న అన్ని మండల కేంద్రాలు, సబ్ సెంటర్లో సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు, మందులు పంపిణీ. గ్రామాల్లో పారిశుధ్యంపై ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలి.2న గ్రామసభల ఏర్పాటు, మహా త్మాగాంధీ జయంతి ఉత్సవాలు, స్వచ్ఛ భారత్ దినోత్సవం, స్వచ్ఛత ప్రతిజ్ఞ, బహుమతుల ప్రదానోత్సవం, పారి శుద్ధ్య సిబ్బందికి సన్మానం, బీమా పత్రాలు, పీపీఈ కిట్లు పంపిణీ.

ఏర్పాట్లు పూర్తి....
డీఆర్‌డీఏ పీడీ ఎ.శేఖర్ రెడ్డి

జిల్లాలోని అన్ని గ్రామాలలో మంగళవారం నుండి స్వేచ్ఛత హీ సేవ కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లను పూర్తి చేశాం. ప్రతి గ్రామంలోనూ రోజువారి కార్యక్రమాలను నిర్వహించి వివరాలను నమోదు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ కార్యక్రమాలలో ఆరు కార్యక్రమాలు అతి ముఖ్యమైనవి. అందులో మొదటిది అమ్మ కోసం మొక్క నాటడం. ఈ కార్యక్రమల నిర్వహణపై కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. మండలాలలో ఎంపీడీవోలు కార్యక్రమాన్ని పర్యవేక్షించేలా మార్గదర్శకాలు విడుదల చేశాం.

వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

- సరుకులు పంపిణీ వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



గత వారం రోజుల క్రితం నిరంతరాయంగా కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లా రూరల్ ఏరియా లోని కాసనతండ, వలయతండా గ్రామాలలో నివాసగృహాలు నీట మునిగి సర్వం కోల్పోయి ఇబ్బంది పడుతున్న ప్రజలను ఆదుకోవాలనే ఉద్దేశంతో జిల్లా రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు 4 లక్షల రూపాయల విలువ గల వంట సామాగ్రి అందించాలని నిర్ణయించారు. 300 కుటుంబాలకు సరిపడ నిత్యవసర సరుకులు వంట సామాగ్రి, బట్టలు, బెడ్ షీట్స్, టార్పాలిన్ పట్టాలు తదితర వస్తువులను జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు ఆర్థిక సహకారంతో జిల్లా కలెక్టర్ జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షులు సి. నారాయణ రెడ్డి చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ వాహనాన్ని సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో రెడ్ క్రాస్ సంస్థ సేవలు ప్రశంసనీయమని అదేవిధంగా మన తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మేనేజింగ్ కమిటీ సభ్యులు స్వచ్ఛందంగా వరద బాధితులకు ఆదుకోవాలనే ఉద్దేశంతో వారికి కావాల్సిన నిత్యవసర సరుకులు అందజేయాలనే ఆలోచన చాలా గొప్ప ఆలోచనని ప్రతి మనిషిలో సేవా దృక్పథం అవలంబించుకోవాలని అన్నారు. ఆపదలో ఉన్న సాటి మనిషిని ఆదుకోవడం కనీసం మానవ ధర్మం అని జిల్లా రెడ్ క్రాస్ సంస్థ వారు చేస్తున్న ఈ సహకారం మరవలేనిదని పేర్కొన్నారు. జిల్లాలో యూత్ సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలని ఎల్లప్పుడూ నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి, స్టేట్ ఎం సి మెంబర్ మందడి నర్సిరెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ పుల్లారావు, ట్రెజరర్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేనేజింగ్ కమిటీ మెంబర్స్ ఖమ్మంపాటి కోటేశ్వరావు, ఎస్. సరస్వతి, బుక్కేశ్వరయ్య, జల్లా దశరథ, ఊరుకొండ ప్రభాకర్ రెడ్డి, సభ్యులు ఆమంచి రాజలింగం, మిరియాల యాదగిరి, యూత్ వాలంటీర్స్ పిసికే లక్ష్మీ ఈశ్వర్, భువనగిరి శివ, పూర శివ, సాయి, శ్రావణ్, సందీప్, సాయి, నవదీప్, రజనీకాంత్, పెరికి సంపత్, కుమార్, నేటి విప్లవ కుమార్, అంజయ్య, కోట్ల జయపాల్ రెడ్డి, సిబ్బంది సద్దాం హుస్సేన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతాంగ పోరాటానికి మతం రంగు పూయొద్దు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి బీజేపీ మతం రంగు పూసేందుకు ప్రయత్నిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి విమర్శించారు. తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలో మన్నె బక్కారెడ్డి స్మారక స్థూపం వద్ద ఆ పార్టీ మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.దేశానికి 1947 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్యం వచ్చినప్పటి హైదరాబాద్ విలీనం కాలేదన్నారు. హైదరాబాద్ నవాబుల అండతో అనేక అకృత్యాలకు,హత్యలకు మహిళల చెరపట్టుట జరిగేదన్నారు.ఇట్లాంటి స్థితిలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రా మహాసభ1946లో వెట్టి చాకిరి నిర్మూలించాలని,దున్నేవానికి భూమి కావాలని పిలుపు ఇచ్చిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాదు నవాబు కు వ్యతిరేకంగా జరిగిన ఈ పోరాటంలో 1500ల మంది వీరుల హత్యకు గురయ్యారన్నారు. మొక్కవోని దీక్షతో ముందుకు పోతున్న సాయుధ పోరాటాన్ని అనుచేందుకు కేంద్ర ప్రభుత్వము కేంద్ర బలగాలను పంపించిందన్నారు.కేంద్ర బలగాల చేతుల్లో 2500 మంది అమరులయ్యారు అయినా తెలంగాణ సాయుధ పోరాటం వెనుకకు తగ్గలేదన్నారు. తెలంగాణలో 3వేల గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు ఏర్పాట అయ్యాయన్నారు.10లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టులు అన్నారు.సాయుధ పోరాటంలో భీమిరెడ్డి నరసింహారెడ్డి,బొమ్మగాని ధర్మభిక్షం,రావి నారాయణరెడ్డి,బద్దం ఎల్లారెడ్డి,ఆరుట్ల రామచంద్రారెడ్డి,ఆరుట్ల సుశీల దేవి, కోదండరామిరెడ్డి, గుత్తా సీతారాంరెడ్డి నాయకత్వంలో సాగిన రైతాంగ సాయుధ పోరాటంలో కుల మతాలకు అతీతంగా ప్రజలు పాల్గొన్నారన్నారు.బాంచన్ నీ కాళ్ళు మొక్కుతా అన్న బక్కనితో బాంచల కొడుకుల్లారా మీ అరాచకాలు సాగమంటూ దొరలను పొలిమేలు తరిమి చరిత్ర పోరాటానికి ఉందన్నారు.సాయుధ పోరాటంతో సంబంధంలేని మతోన్మాద శక్తులు మొత్తం రంగు పూసేందుకు ప్రయత్నిస్తుందన్నారు.అమరవీరుల ఆశయ సాధన కోసం మతోన్మాద చర్యలను తిప్పి కొట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దొంతగోని పెద్దులు, జిల్లా కమిటీ సభ్యులుభు రుగకృష్ణారెడ్డి, గుంటొజు శ్రీనివాసచారి, మండల కార్యవర్గ సభ్యులు పిట్ట రాములు,మల్లె పెల్లి లలిత, చింతకాయల నరసింహ,చౌటుప్పల్ మండల కమిటీ సభ్యులు తడక మోహన్,కొండే శ్రీశైలం,నారాయణపురం మండల కమిటీ సభ్యులు జనిగల నరసింహ,ఉప్పలపల్లి బాలకృష్ణ, శివశట్టి లాలయ్య,రాచకొండ కృష్ణ, సురవికృష్ణ,కడతాల భిక్షం,బద్దుల వెంకటేశం,చాడ నరసింహ,కొంతం శ్రీనివాస్‌రెడ్డి,డవుల జంగయ్య,బొడ్డుపల్లి లాలయ్య, చిలువేరు గాలయ్య,మన్నె భూపాల్‌రెడ్డి, మన్నె శేఖర్‌రెడ్డి,రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.అంతకుముందు పుట్టపాక గ్రామ శాఖ ఆధ్వర్యంలో గుత్తా సీతారాంరెడ్డి స్తూపం వద్ద జెండా ఎగరవేసి నివాళులర్పించారు.

నేడు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఉదయం 10 గంటలకు తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకాని ఆవిష్కరించనునట్లు కలెక్టర్ హనుమంతు కే.జెండగే సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం చైర్మన్ ప్రసంగం, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించబడతాయని, అధికారులందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు.

ప్రభుత్వవిప్, మదర్‌డెయిరీ డైరెక్టర్లకు సన్మానం

నవతెలంగాణ-రాజపేట



ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సోమవారం రాజా పేట మండలకేంద్రంలో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయనతో పాటు నూతన మదర్ డెయిరీ డైరెక్టర్ కల్లేపల్లి శ్రీశైలంను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడోత్ విట్టల్‌నాయక్‌లను కాంగ్రెస్ మండలనాయకులు రేగుసిద్దులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మహేందర్‌గౌడ్, మోత్కుపల్లి ప్రవీణ్, కేదార్‌గౌడ్, పాల సొసైటీ చైర్మన్ ఎమ్మ వెంకటేష్, ఐరన్ నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో రక్తం ఉన్నంతవరకు కమ్యూనిస్టు పార్టీ ఉంటుంది

నవతెలంగాణ-చిలుకూరు

దేశ ప్రజలలో రక్తం ఉన్నంతవరకు కమ్యూనిస్టు పార్టీ బతికి ఉంటుందని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేనేపల్లి వెంక టేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని పార్టీ ఆధ్వర్యంలో బేతవోలు గ్రామంలో అమర జీవి సీతారాం ఏచూరి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏచూరి విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు భావాలతో పునికి పుచ్చుకొని దేశ రాజకీయాలను శాసించారన్నారు. కమ్యూనిస్టు పార్టీకి దేశవ్యాప్తంగా పేరు ప్రతిష్టలు తెచ్చిన గొప్ప వ్యక్తి అన్నారు అటువంటి వ్యక్తి మరణం పార్టీకి కార్యకర్తలకు దేశానికి తీరని లోటు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాగటి రాములు మాజీ ఎంపీటీసీ బత్తిని అలివేలు వెంకటయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు ఎగడి లింగయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పిల్లి వీరమల్లు అమరబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌గా బూరుగు నిర్మల

నవతెలంగాణ-నిడమానూరు

తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ గా బూరుగు నిర్మల సోమవారం బాధ్యతలు స్వీకరించారు.పదేళ్ల గా ఒకేదగ్గర పనిచేస్తున్న ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు తమను వేరే ప్రాంతాలకు బదిలీ చేయాలని అనేక సార్లు ఉన్నంతధికారులకు విన్నవించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఆదర్శ పాఠశాల లో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ లతో పాటు ఉపాధ్యాయులను బదిలీ చేస్తున్నట్లు శనివారం సాయంత్రం వారికి ఆర్డర్ లో పేర్కొనడం తో వెంటనే వారంతా విధుల్లో చేరారు. త్రిపురారం మండలం కంపసాగరం ఆదర్శ పాఠశాల్లో 2013నుండి పనిచేసిన నిర్మల నిడమానూరు ఆదర్శ పాఠశాలకు బదిలీ పై రాగ ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఎల్. రంజిత తుంగపాడ్ ఆదర్శ పాఠశాలకు బదిలీ పై వెళ్లారు.

పేదలకండ ఎర్రజెండా

- చైతన్య నగర్ మహాసభలో హాశం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కష్టజీవులకు, కార్మికులకు, నిరుపేదలకు ఎల్లప్పుడూ అండదండ గా ఎర్రజెండా ఉంటుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం అన్నారు. సోమవారం నల్గొండ పట్టణంలోని ఏడు, ఎనిమిది వార్డుల శాఖ మహాసభ చైతన్య నగర్‌లో నిర్వహించారు.. ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ ఈ సమాజంలో దోపిడీ ఉన్నంతకాలం కమ్యూనిస్టులు ఉంటారని దొరలు, పెత్తందారుల , భూస్వాముల, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాడుతుంటారని అన్నారు. నాటి నైజాం వెట్టిచాకిరికి వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాట గడ్డ నల్లగొండ అని నాటి స్ఫూర్తితో కేంద్రం ప్రభుత్వం ప్రజా ఆస్తులను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న విధానాన్ని ప్రైవేటీకరణ విధానాలను వ్యతిరేకిస్తూ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని పేదలకు 120 గజాల ఇంటి స్థలం ఇచ్చి కేంద్రం ఐదు లక్షలు, రాష్టం ఐదు లక్షలు మొత్తం పది లక్షల ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని, అర్హత కలిగిన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇవ్వాలని కాంగ్రెస్ ఎన్నికల





మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పెన్షన్లు వెంటనే పెంచాలని, మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 2500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. నల్గొండ పట్టణంలో నిర్మించిన 552 ఇండ్లను డ్రా ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు మౌలిక సదుపాయాలు కల్పించి స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. మహాసభ ప్రారంభానికి ముందు సీపీఐ(ఎం) అఖిలభారత కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి కి, రాష్ట్ర సీనియర్ నాయకులు పి. అనంతరామ శర్మకు సంతాపం వ్యక్తం చేశారు. ఆ పార్టీసీనియర్ సభ్యులు ఎస్ కె. మహబూబ్ అలీ అధ్యక్షతన జరిగిన మహాసభలో శాఖ కార్యదర్శిగా మారగోని నగేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలో ఆ పార్టీ శాఖ సభ్యులు బిరుదొజు రామాచారి, చింతల శోభన్, ఉంగరాల సైదులు, మారగోని యాదయ్య మారేపల్లి సత్తయ్య శివ పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)



అమరుల త్యాగాలు మరువ లేనివని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకట రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఆత్మకూరు(ఎస్) మ ండలం పాత సూర్యాపేట గ్రామంలో సాయుధ పోరాట యోధుల స్తూపాలపై జెండా ఎగరవేసి జోహార్లు అర్పించి మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమి, బుక్తి, విముక్తి, కై వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడి అనేకమంది అమరులయ్యారని వారి త్యాగం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆవిరె అప్పయ్య, మండల కమిటీ సభ్యులు రాచకొండ సైదులు, గంపల ఎల్లయ్య, బెల్లంకొండ చక్రయ, యాతాకుల మల్లయ్య, ఎరుకల నాగరాజు, యాతాకులు వెంకన్న, మూల విజయ్ రెడ్డి పాల్గొన్నారు.

సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెన్ పహాడ్



తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని భక్తాలపురం గ్రామంలో శనివారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా అమర వీరుల స్థూపాల దగ్గర కొవ్వొత్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటించి మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో హిందువులు, ముస్లిములు అనేది లేకుండా కలసి కట్టుగా పోరాడి తెలంగాణను విముక్తి చేశారన్నారు. ఆ పోరాటానికి సంబంధం లేని బీజేపీ వాళ్ళు హిందువులు కలసి ముస్లిం రాజుకు వ్యతిరేకంగా పోరాడారని అందువల్ల అది ముస్లింల మీద హిందువులు సాధించిన విజయమని బీజేపీ తప్పుడు ప్రచారం చేయడం సిగ్గు చేటన్నారు. భక్తాలపురం గ్రామంలో చింతం సోమయ్య, నీలాల పెద్దచంద్రయ్య, గౌని మట్టపల్లి, నల్లపు రామకోటయ్య, ఇరుగు మట్టయ్య, గోపాలదాస్ కనకయ్య, నెమ్మాది వెంకయ్యలు పోరాటంలో ఉన్నారని పోరాట అనంతరం నెహ్రూ సైన్యాలు గ్రామాలపై కమ్యూనిష్టు కార్యకర్తలను పట్టుకొని చెట్లకు కట్టేసి కాల్చి చంపారన్నారు. అనాటి నుండి ఈనాటి వరకు భక్తాలపురం లో ఎర్రజెండా పేదల కోసం పోరాడుతుందన్నారు. అనంతరం సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చింతా వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) గ్రామశాఖ కార్యదర్శి నెమ్మాది పీరయ్య, అడివయ్య, ఇరుగు రమేష్, గోపాలదాస్ సైదులు, గ్రామ పెద్దలు నల్లపు రామ్మూర్తి, జుట్టుకొండ గణేష్, చింతం ఉపేంద్ర, నీలాల సతీష్, కిరణ్, ఇరుగు జాని, నెమ్మాది నాగరాజు, పవన్, పసుపులేటి రమేష్, సందీపు, పద్మక్క, రవి, సూరి, సిరవంగి సోమయ్య, సతీష్, జనార్ధన్ పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను బీజేపీ ప్రభుత్వం వక్రీకరిస్తుందని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ విమర్శించారు. ఆలేరు మండల కేంద్రంలో సోమవారం ప్రజాసంఘాల కార్యాలయంలో డీవైఎఫ్ఐ పట్టణ మహాసభకు హాజరై మాట్లాడారు.దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చినబీజేపీ ప్రభుత్వం నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించి, మతోన్మాద భావజాలాన్ని ,నేటితరం యువతకు తప్పుడు పద్ధతులలో చూపించి యువతను చరిత్రను మోసం చేయాలని కుట్ర చేస్తుందని విమర్శించారు.నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా అనేక మంది కమ్యూనిస్టు యోధులు పోరాడి ప్రాణాలర్పించారన్నారు.వారి ఆత్మబలిదానాల ఫలితంగానే నేడు స్వేచ్ఛ స్వాతంత్ర వాయువులు అనుభవిస్తున్నామని చెప్పారు. దీన్ని వ్యతిరేకిస్తూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చరిత్రను మార్చాలని కుట్ర చేస్తుందన్నారు.వీర తెలంగాణ సాయుధ రహితంగా పోరాట స్ఫూర్తిని తీసుకొని యువత పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఎ ఇక్బాల్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు



చెన్న రాజేష్, పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్, జిల్లా కమిటీ సభ్యులు వడ్డెమాను విప్లవ కుమార్, మాదాని నవీన్, యాట సందీప్, ఆలేటి రాము, ఎండి అఖిల్, యాసారపు ప్రసాద్, గాడిపల్లి ప్రశాంత్, దండు నాగరాజు, మంగళపల్లి శివకుమార్, ఎండి బాబా నూరుద్దీన్, ఆర్ వినయ్, సన్నీ, భాస్కర్ పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే

నవతెలంగాణ-మఠంపల్లి



తెలంగాణ సాయుధపోరాటానికి నిజమైనవారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్, మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చౌటపల్లిలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుడు ఇరిగేల లింగారెడ్డి స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణాలను కమ్యూనిస్టులు బలిదానం చేసి తెలంగాణ ప్రాంతంలో జాగిర్దారులు, భూస్వాముల వద్ద ఉన్న లక్షల భూములు గుంజి పేదలకు పంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఇరిగిల వెంకటరెడ్డి,కే వెంకట్ రెడ్డి,చల్ల లింగయ్య,సి వెంకట్ రెడ్డి,రాము పాల్గొన్నారు.

పేద ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వం

- ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



రాష్ట్ర ప్రభుత్వం పేదప్రజల సంక్షేమం కోసంపని చేస్తుందని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి స్పష్టం చేశారు.సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మండలం లో ప్రాంతాలకు చెందిన 16 మంది లబ్దిదారులకు 16 లక్షలు కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని గుర్తుచేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇచ్చిన అన్ని హామీలను నెర వేర్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరోజ పావని,జిల్లా పరిషత్ మని వైస్ చైర్మెన్ కర్నాటీ లింగారెడ్డి,మాజీ ఎంపిపి రమావత్ శంకర్ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి,మాజీ జెడ్పిటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి,పీఏసీఎస్ అధ్యక్షులు గుంటుక వెంకట్ రెడ్డి,మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు పగడాల నాగరాజు పాల్గొన్నారు.

ఆకారంలో అన్నదానం

నవతెలంగాణ- శాలిగౌరారం

మండలంలోని ఆకారంగ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆంజనేయ స్వామి కమిటీ ఆధ్వర్యంలో శనివారం వెయ్యిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆంజనేయులు గణేష్ కమిటీ అధ్యక్షులు ఐతగోని సైదులు మాట్లాడారు. స మాజంలో మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలన్నారు. 1991 నుండి నేటి వరకు అప్రహతి హారంగా గత 33 ఏండ్ల గా ప్రతి ఏడాది గణేష్ పూజలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమం లో యువకులు, చిన్నారులు, మహిళ లు పెద్ద ఎత్తున భక్తి శ్రద్ధలతో పాల్గొనడం అభినందనీయమన్నారు . అనంతరం సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆంజనేయ కమిటీ అధ్యక్షులు ఐతగోని సైదులు గౌడ్ , మాజీ వార్డ్ మెంబర్ ఐతగోని వెంకన్న గౌడ్ , గుండగాని సైదులు, దయాకర్ రెడ్డి, డాక్టర్ రమేష్, బడేటి నాగరాజు, కారింగుల సైదులు, కుక్కడపు రవి, కారింగుల వెంకన్న, బడేటి వెంకన్న పాల్గొన్నారు.

నిఘా నీడలో గణేశ్ నిమజ్జనం

నవతెలంగాణ-పెద్దవూర

నవరాత్రులు పూజలు అందుకున్న వినాయకుడికి సోమవారం ఘనంగా వీడ్కోలు పలికేందుకు భక్తులు సిద్ధమవుతుండగా, ప్రశాంత వాతవరణంలో శోభాయాత్రలు సాగేందుకు పోలీస్ యంత్రాంగం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు. నల్లగొండ పెద్దవూర మండలం సమ్మక్క సారక్కపుష్కర ఘాట్ వద్ద నిమజ్జనానికి పోలీసులు ఏర్పాట్లు చేశారు. నిమజ్జనం సందర్భంగా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నారు.పుష్కర ఘాట్ వద్ద వైద్య సిబ్బందిని కూడా ఏర్పాటు చేశారు నాగార్జునసాగర్ వద్ద పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది. ఆయాచోట్ల విద్యుద్దీపాలతోపాటు బారికేడ్లు, క్రేన్లు ఏర్పాటు చేశారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు.

యువత స్వశక్తితో ఎదగాలి : మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ-చిట్యాల



వ్యాపారసంగాన్ని అభివృద్ధి చేస్తే పట్టణాలు అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.చిట్యాల పట్టణ కేంద్రంలో ప్రముఖ వ్యాపారవేత్త బుస్స శ్రీనివాస్ నూతన షోరూం శ్రీ బాలాజీ మోటార్స్ బజాజ్ బైక్ షోరూంను సోమవారం రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారరంగాన్ని అభివృద్ధి చేసినట్లయితే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని అన్నారు. వ్యాపారస్తులకు ప్రభుత్వం నుంచి సహకారం ఉంటుందని అన్నారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కార్యక్రమానికి వేరువేరుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పాటి మాధవరెడ్డి, శివకోటి యాదగిరి పాల్గొన్నారు.

వైభవంగా గణనాథుని శోభాయాత్ర

నవతెలంగాణ-నకిరేకల్



చౌదరి గణేష్ మండలి, అక్షర గణపతి ఆధ్వర్యంలో సోమవారం వినాయకుని శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. పట్టణంలోని పలు వీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు. వినాయకుని కోలాటాల ప్రదర్శన మధ్య ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో చౌదరి గణేష్ మండలి ప్రతినిధులు పొదిలి రమేష్, యల్ల ప్రసాద్, నూతల పాటి మల్లికార్జున్ పొదిలే వెంకటేశ్వర్లు, శ్రీను, వెంకటరత్నం, పండుగ తిరుమలయ్య, పువ్వాడి కొండయ్య, నూతలపాటి నారాయణ, కొండయ్య, నాగయ్య, పులివర్తి నారాయణ, కందాల సురేందర్ రెడ్డి, వంటల ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

- తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-కట్టంగూర్



భూమి, భుక్తి ,విముక్తి నినాదంతో ఆరంభమైన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని నేటి యువత కొనసాగించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం మండలంలోని చెర్వు అన్నారం గ్రామంలో సాయుధ పోరాట వారోత్సవాలు భాగంగా పసునూరి వెంకట్ రెడ్డి, ముస్కు వెంకట్ రెడ్డి స్థూపాలకు పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. వెట్టి చాకిరి కి వ్యతిరేకంగా సామాజిక న్యాయ సాధన, అక్షరాస్యత, అందరికీ అభివృద్ధి, సమసమాజ స్థాపన అనేదిశగా సాగిందని అన్నారు. తొలుత ఆంధ్ర మహాసభ అండతో సాంస్కృతిక సమరంగా మొదలై 1946 జూలై 4న కడివెండిలో దొడ్డి కొమరయ్య అమరత్వంతో సాయుధ పోరాట ఫిరంగులై పేలింది అన్నారు. ఈ మహోజ్వల పోరాటంలో దొరలు, జాగిర్దారుల దౌర్జన్య క్రీడలు, నిజాం సేనల నిరంకుశ దాడులు, రజాకార్ల దోపిడీ ఆకృత్యాలు , నెహ్రూ సైన్యాల అరాచకాల అన్నింటినీ మట్టి కల్పించిన వీరులను స్మరించుకుంటూ, నేటి పాలకులు నాటి చరిత్రను వక్రీకరిస్తూ హిందూ ముస్లిం మత తగాధ గా చూపిస్తున్న విష ప్రచారాన్ని తిట్టికొట్టాలన్నారు. 4000 మంది అమరుల రక్తతర్పణం , 3000 గ్రామాల్లో ప్రజారాజ్యం, 10 లక్షల ఎకరాల భూ పంపిణీ, ,వెట్టిచాకిరి రద్దు ఇలా అనేక అంశాలకు పునాదిగా నిలిచింది వీర తెలంగాణ సాయుధ పోరాటం అని అన్నారు. నిజాం రజాకార్లను నెహ్రూ సైన్యాలను మట్టికరిపించి ఈ నేలను వీర భూమిగా రూపుదిద్దిందని అన్నారు. నాటి మహోత్తర పోరాటానికి ఇంధనం ప్రజా కలలే అని అన్నారు. తెలంగాణ అమరుల ను స్మరించుకునేందుకు ఉద్యమ పల్లెల్ని, యోధుల సమాధుల్ని సందర్శించి వాళ్లకు నివాళులర్పిస్తున్నామన్నారు. కొన్ని పార్టీలు తెలంగాణ సాయుధ పోరాటాన్ని చరిత్రను వక్రీకరించేందుకు కుట్రలు చేస్తున్నాయన్నారు వారికి ప్రజలే గుణపాఠం చెప్తారున్నారు... తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని తీసుకొని. నేటి యువత ప్రజా సమస్యలపై కొట్లాడాలన్ని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు చిలుముల రామస్వామి , కక్కిరేణి రామస్వామి గడగోజు రవీంద్రచారి, మాజీ జెడ్పిటిసి చిలుముల హేమంతయ్య శాఖ కార్యదర్శి చిలుముల కృష్ణయ్య, గంట వెంకన్న,నంద్యాల రాంరెడ్డి,మాజీ సర్పంచ్ రెడ్డిమల్ల బిక్షం, దశరథ,సుధాకర్, గద్దపాటి రామస్వామి, నరేష్ , అశోక్ ,మధు, రాములు , బిక్షం,నరసింహ శ్రీను, మల్లయ్య మైసయ్య, స్టాలిన్.చిత్తలూరి నాగరాజు సురేష్ ,మల్లయ్య అశోక్,వెంకులు.జనార్ధన్,దివ్య బిరప్ప పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకటి రంగారెడ్డి అన్నారు. స్థానిక హౌసింగ్ బోర్డులో ఆయా వార్డుల శాఖల మహాసభలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా వార్డులలో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఉద్యమంలో ద్వారా ప్రభుత్వ పై ఒత్తిడి తీసుకురావాలన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ కార్యకర్తలు ఆయన వార్డులలో ఉన్న సమస్యలను గుర్తించి ప్రజలను సమీకరించి ప్రజాద్యమాలు చేయాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్రను ప్రజలకు వివరించి చైతన్యపరచాలన్నారు. మహాసభల ద్వారా నూతనంగా ఎన్నికైన కమిటీలు పార్టీ బలోపేతం కోసం పాటుపడాలని కోరారు. అనంతరం నూతన కమిటీలను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జగదీశ్ చంద్ర వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, సీనియర్ నాయకులు గాదె పద్మ, జిల్లా కమిటీ సభ్యులు పరుశు రాములు, వరలక్ష్మి,ఎండి అంజాద్, నాయకులు అరుణ గాయం వెంకటరమణారెడ్డి, అమీనా బేగం, రాజ్యం, వెంకన్న, అచ్చాలు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ,అవుట్ సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ కోదాడరూరల్



రాష్ట్రంలో వివిధ రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ లో పనిచేస్తున్న ఆర్టీసీ కాంట్రాక్ట్ వర్కర్స్ ని సర్వే చేసి మాట్లాడారు. 30 సంవత్సరాలుగా బస్టాండ్లో పనిచేస్తున్న ఆర్టీసీ స్వీపర్సు అండ్ గ్యారేజీ వర్కర్స్గా పనిచేస్తున్న కాంట్రాక్టు వర్కర్స్ కి నేటికీ కనీస వేతనం లేదని రాష్ట్ర ప్రభుత్వం కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ వేతనం ఇచ్చి ఎక్కువ శాకిరి చేయించు కుంటున్న ప్రభుత్వానికి కార్మికులు తగిన బుద్ధి చెప్పాలని వారన్నారు. గత ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔర్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసీ వారిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిస్తా అని మాయమాటలు చెప్పి కార్మికులను మోసం కనుమ రుగైపోయిందని వారు అన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ గుర్తింపు కార్డులు ఇవ్వాలని పెండింగ్ వేతనాలు చెల్లించాలని వారు అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వాన్ని పడుతుందని హెచ్చరించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందని వారి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు నిర్వహిస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, కార్మికులు సైదమ్మ, కందుకూరి సుగుణమ్మ, చైతన్య, నాగమ్మ, సరోజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి

నవతెలంగాణ-మద్దిరాల



తెలంగాణ సాయుధ పోరాట వీరుల వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజాసమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపు ఇచ్చారు. సోమవారం మండలంలోని గోరంట్ల గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సాయుధ పోరాటంలో పాల్గొని అమరులైన దీకొండ వెంకన్న, బానోతు లచ్చిరాం నాయక్, సిరంశెట్టి సోమయ్య, దీకొండ లింగయ్య, చిత్రపటాలకు పూలమాలవేసి జోహార్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. అనంతరం సిపిఎం మండల కమిటీ సభ్యులు దీకొండ రంగయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో జీవితాలను త్యాగం చేసి దోపిడీ వెట్టి చాకిరి నుండి ప్రజలను విముక్తి చేసిన చరిత్ర కమ్యూనిస్టులు దేనిని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, సిపిఎం మండల నాయకులు పోలోజు సైదులు,గ్రామ శాఖ నాయకులు దీకొండ వెంకన్న, దీకొండ సోమయ్య పులుసు లింగయ్య, కన్నె వీరన్న, గంధసిరి ఎల్లయ్య, గంధసిరి నరసయ్య, తాళ్లపల్లి చంద్రయ్య, కాశయ్య వెంకన్న, బానోతు టీకియా, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మరణం మార్క్సిస్టు ఉద్యమానికి తీరని లోటు

సీపీఐ(ఎం) అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం మార్క్సిస్టు ఉద్యమానికి తీరని లోటు అని కోట గోపి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పార్టీ కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి జోహార్లు అర్పించి మాట్లాడారు. ఏచూరి దేశ రాజకీయాల్లో ఒక మహత్తర శక్తిగా వెలుగొందాడని అన్నారు. దేశం ఒక మంచి మేధావిని కోల్పోయిందని అన్నారు. ఏచూరి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, సిపిఎం మండల నాయకులు దీకొండ రంగయ్య,పోలోజు సైదులు, కన్న వీరన్న,పులుసు లింగయ్య, బానోతు టీకియా పాల్గొన్నారు.



ఇంజనీర్లకు సన్మానం

నవతెలంగాణ-మిర్యాలగూడరురల్

మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీర్స్ డే మహోత్సవాన్ని సోమవారం స్థానిక లయన్ రంగాచార్యులు రంగనాయకమ్మ లయన్ ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎనగండ్ల లింగయ్య, కార్యదర్శి మల్లారెడ్డి, కోశాధికారి బి.ఎం నాయుడు, క్లబ్ సభ్యులు ఆసుపత్రి కార్యదర్శి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

ఏడు తరగతులకు ఒక్కడే..

- ఉపాధ్యాయ లు లేకపోవడంతో ప్రవేట్ పాఠశాలకు విద్యార్థులు
- గోపలాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో దుస్థితి

నవతెలంగాణ-నార్కట్పల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీఠం వేస్తూ ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు ఏర్పాటు కై అమ్మ ఆదర్శ పాఠశాల విద్యా కమిటీ లను ఏర్పాటు చేసి బలోపేతం చేస్తుంది. గత 13 సంవత్సరాలుగా జరగని ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు చేపట్టింది. ఈ క్రమంలో మండల పరిధిలోని గోపలాయపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో నలుగురు ఎస్జీటీలు ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లు పోస్టులు ఉన్నాయి. ఇటీవల జరిగిన బదిలీలలో కేవలం ఒక్క ఉపాధ్యాయులు మినహా మిగతావారు బదిలీలో వేరే పాఠశాల కువెళ్లారు. గత విద్యా సంవత్సరంలో 50 మంది విద్యార్థులు ఉండడంతో ఉపాధ్యాయుల సంఖ్య కుదిస్తూ కేవలం ఒక స్కూల్ అసిస్టెంట్, ఒక ఎస్జీటీ కి పరిమితం చేశారు. ఆ పాఠశాల చెందిన ఎస్జీటీ ఉపాధ్యాయులు దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళింది. దీంతో కేవలం ఒకే ఒక ఉపాధ్యాయుడు మిగిలారు. 58 విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడంతో 24 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లిపోయారు.

ఏడు తరగతులకు ఒకే ఒక్క ఉపాధ్యాయుడు

ప్రాథమికోన్నత గోపలాయపల్లి పాఠశాలలో ఏడు తరగతుల్లో 35 మంది విద్యార్థులు ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్నారు. ఏడు తరగతు ల విద్యార్థులకు ఒకే ఒక్క ఉపాధ్యాయుడు బోధిస్తున్నారు. ఉన్నత అధికారుల దృష్టికి గ్రామస్తులు మొరపెట్టుకున్నప్పటికీ స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గార్లపాటి రామ్ రెడ్డి జీవితం ఆదర్శనీయం

నవతెలంగాణ-కేతపల్లి



తెలంగాణ సాయుధ పోరాట యధుడు చెరుకుపల్లి గ్రామానికి 30 సంవత్సరాలు సర్పంచిగా చేసిన అమరజీవి కామ్రేడ్ గార్లపాటి రామ్ రడ్డి జీవితం నేటి యువతకు ఆదర్శనీయమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు అన్నారు. మండలంలోని చెరుకుపల్లి గ్రామంలో సోమవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చెక్కుపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, 30 సంవత్సరాలు సుదీర్ఘంగా చెరుకుపల్లి గ్రామ సర్పంచిగా పనిచేసినటువంటి అమరజీవి కామ్రేడ్ గార్లపాటి రామ్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి వారికి జోహార్లు అర్పించారు. ఆయన సతీమణి యగు గార్లపాటి సుగుణమ్మ శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం కాలంలో బాంచన్ దోరా నీకాల్మోక్త అన్న మట్టి మనుషుల చేత బందుకు పట్టించి గడీల దొరలను పల్లెల నుంచి పట్నానికి ఊరికించిన సంఘటనలు కొనియాడారు, 4000 మంది తమ ప్రాణాలను బలిదానం గావించి 3000 గ్రామాలలో ప్రజారాజ్యాలు నిర్మించి. పది లక్షల ఎకరాల భూముల్ని పంచినటువంటి ఘనత కమ్యూనిస్టుల దేనని కొనియాడారు. ఆ పోరాట పటిమ నేడు యువతకు ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మర్రయ్య, పార్టీ మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు, పార్టీ సీనియర్ నాయకులు కోట లింగయ్య లెగిసెట్టి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వినాయక పూజలో ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక చౌరస్తా సెంటర్ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం నందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి గణనాథుని ప్రత్యేక పూజల్లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ కమిటీ నిర్వాకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ నాయిని మాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, సిరాజ్ ఖాన్, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఊటుకూరి వేమన్ రెడ్డి, పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు భీమ్ సింగ్, మధు నాయక్, రాకేష్ నాయక్, రాజు నాయక్, శంకర్ గౌడ్, నీలం లక్ష్మయ్య, లాలు నాయక్, వెంకటయ్య, శ్రీనివాస్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మంగ్యా నాయక్ పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుల శోభయాత్ర

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గత పది రోజులుగా పూజలదుకున్నటువంటి బొజ్జ గణనాథులను సోమవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొండమల్లేపల్లి, గుమ్మడవెల్లి, చింతకుంట్ల, పెండ్లిపాకల, కోల్మంతల్ పహాడ్, చిన్నఅడిసర్లపల్లి, కొత్త బాయ్, దేవరోని తండా, గౌరీ కుంట తండా, కేశ్యా తండా, రాముని గుండ్ల తండా, గణ్య నాయక్ తండా, గుర్రపు తండా గాంధీనగర్, చింత చెట్టు తండా, జానీ గాని తండ వంటి గ్రామాలలో భక్తులు వినాయక విగ్రహాలను వాహనాలపై ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గణనాథులను పీఏపల్లి మండలంలోని అజ్మాపురం గ్రామం వద్ద నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీపీలు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఉపసర్పంచ్లు ,ప్రజా ప్రతినిధులు, అధికారులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య

నవతెలంగాణ-మర్రిగూడ

కాంటెజెన్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంటెజన్స్ కార్మికుల సమస్యలపై సర్వే చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 30 సంవత్సరాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులను ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వడం లేదని ప్రస్తుతం 5200 వేతనం ఇస్తున్నారని , అది కూడా ప్రతినెల సక్రమంగా రావటం లేదని పేర్కొన్నారు.తక్షణమే ప్రభుత్వం వీరిని గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్మికులు కె రంజాన్, కౌసల్య, లక్ష్మమ్మ, వెంకటమ్మ,గ్యార మల్లయ్య అమరేందర్, పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-మోతె



మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కీసరసంతోషి రెడ్డి అన్నదానం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కిషన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మదన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మండల ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మండవ శ్రీను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టి పెల్లి నాగ మల్లయ్య కారింగుల జానయ్య తాటికొండ స్వామి రెడ్డి కోల లింగయ్య విగ్రహ దాత మండవ వెంకన్న కోలా సతీషు బొడ్డు వెంకన్న కారింగుల సైదులు కారింగుల రవి కోలా ఉపేందర్ కన్నంత రెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఏచూరి మరణం దేశానికి తీరని లోటు

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలంలోని ఆరెగూడెం ,చిన్న కాపర్తి ,తాళ్ల వెల్లంల గ్రామాల్లో సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభలు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణంతో ఈ దేశం గొప్ప నాయకున్ని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత కుటుంబంలో జన్మించి తనకున్న విజ్ఞానాన్ని ఈ దేశ ప్రజల కోసం ముఖ్యంగా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని, సిపిఎం నాయకుడిగా కార్మికుల కోసం కష్టజీవుల కోసం పోరాడుతూనే ఉత్తమ పార్లమెంటేరియన్ గా చట్టసభల్లో దేశ ఐక్యత కోసం ప్రపంచ శాంతి కోసం తనదైన శైలిలో పాలకులకు తగిన సహకారాన్ని అందించిన గొప్ప నాయకుడని కొనియాడారు ఈ కార్యక్రమంలో పార్టీ రూరల్ మండల కార్యదర్శి ఆరూరి శ్రీనివాస్, మల్లంమహేష్ పార్టీ సీనియర్ నాయకులు పామనగు%శీ%ఢ్ల అచ్చాలు పార్టీ మండల నాయకులు కత్తుల లింగస్వామి, లడే రాములు, నకిరేకంటి రాములు, కోనేటి రాములు, రూపని ఇద్దయ్య, వీరమల్ల వెంకటేశం, లోడే విష్ణుమూర్తి దేశపాక సైదులు ,మోటి తిరుమలయ్య ,పామనగుండ్ల దశరథ తదితరులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలే పరిష్కార మార్గాలు: ఎస్డబ్ల్యూఎఫ్

నవతెలంగాణ-సూర్యాపేట

ఆర్టీసీలో ఐక్యత పోరాటం నినాదంతో ఏర్పడ్డ సంఘం ఎస్ డబ్ల్యూ ఎఫ్ అని నాటి నుండి నేటి వరకు ఎన్ని అడ్డంకులు ఒడిదుడుకులు ఎదురైనా కార్మిక వర్గ ఐక్యత కోసం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ అన్నారు. సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో యూనియన్ 46వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సీనియర్ నాయకులు ఎస్ఎం రెడ్డి జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బత్తుల సుధాకర్ మాట్లాడుతూ ఐక్యత పోరాటం నినాదంతో కార్మిక వర్గాన్ని చైతన్యం చేస్తూ ఎస్ డబ్ల్యూ ఎఫ్ అనేక ఐక్య పోరాటాలు నిర్వహించిందన్నారు.ఆర్టీసీలో అనేక ఐక్యపోరాటాలకు ఎస్ డబ్ల్యూ ఎఫ్ క్రియాశీలక నాయకత్వం వహించిందన్నారు. అనేక ఐక్యపోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను నేటి పాలకులు తుంగలో తొక్కారన్నారు.2019 ఆర్టీసీ సమ్మెలోనాటి ప్రభుత్వం కార్మికకులపై దమనకాండను ప్రదర్శించిందన్నారు. కార్మికుల ఆగ్రహావేశాలకు గురిగాక తప్ప లేదన్నారు. కార్మిక వర్గం పై నియంతృత కొనసాగిస్తే ఎంతటి వారికైనా మూల్యం తప్పదని హెచ్చరించిన చరిత్ర ఆర్టీసీ కార్మికులది అన్నారు. అధికారంలోకి వస్తే ప్రజాతంత్ర హక్కుల్ని కొనసాగిస్తామని, ఆర్టీసీలో యూనియన్ లని అనుమతిస్తామని కార్మికుల సమస్యల్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వ హామీలు నీటి మూటలు గాని మిగిలిపోయాయన్నారు. తిరిగి వెల్ఫేర్ కమిటీలను పునరుద్ధరించడం కార్మిక వర్గం పై దాడి చేయడమేనని ఈ ప్రక్రియను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆఫీసులో ముక్కలు చెక్కగా ఉన్న కార్మిక సంఘాలను, కార్మికులను ఏకం చేసే బాధ్యత ఎస్ డబ్ల్యూ ఎఫ్ తీసుకుంటుందన్నారు. ఆర్టీసీలో కార్మికులు ఆశించిన విధంగా ప్రభుత్వం వ్యవహరించడం లేదని గత ప్రభుత్వ విధానాలను కొనసాగించడం దుర్మార్గమని విమర్శించారు. కార్మిక వర్గం అంతా ఐక్యంగా ముందుకు వెళ్లి మరో పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఇందిరమ్మ కాలనీ వాసుల సమస్యలను పరిష్కరిస్తాం

నవతెలంగాణ- మిర్యాలగూడ రురల్

ఇందిరమ్మ కాలనీలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ ఆరవ వార్డు లో వర్షపు నీరు కాలనీలో చేరి బురదమయంగా మారడంతో స్పందించిన ఆయన వెంటనే కాలనీకి వచ్చి సమస్య పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే తనను సంప్రదించాలని స్పందించారు. కార్యక్రమంలో ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లె భాస్కర్, కాలనీవాసులు చంద్రయ్య, సాంబయ్య అశోక్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న మంత్రి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా నేడు ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పోలీసు గౌరవ వందనం స్వీకరిస్తారని, అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి సందేశం ఇస్తారని, దీంతోపాటు బాల బాలికలచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,ప్రభుత్వ సంస్థలు, స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీలు,అన్ని కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని ఆయన తెలిపారు.

చెరువులో బోర్లు

- ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-నార్కట్పల్లి




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెరువుల ను కాపాడం కోసం ప్రత్యేకంగా హైడ్రా ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి చెరువు స్థలాల్లో నిర్మించిన కట్టడాలను కూల్చివేస్తున్న సంఘటన కొనసాగుతున్న తరుణంలో మండల పరిధిలోని తొండలవాయి గ్రామంలోని అరాం చెరువులో ఆ గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఏకంగా చెరులోనే బోర్లు వేసి నీటిని పొలాలకు తరలించకపోతున్నారు. బోర్లు వేయడంతో పాటు చెరువు స్థలాలను ఆక్రమిస్తున్నారు. ఇట్టి విషయాన్ని స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం చెరువులను కాపాడుతుంటే మరోవైపు రాజకీయ ముసుగులో కొంతమంది ఏకంగా చర్లనే కబ్జా పెడుతున్నారు. ఇట్టి విషయంపై ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోకపోవడం ప్రశ్నార్థకంగా మారింది.

70 ఎకరాల చెరువులో 20 బోర్లు

మండల పరిధిలోని తొండలవాయి గ్రామంలో ఉన్న ఆరాం చెరువు 70 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఈ చెరువుకు ఆసిఫ్ నగర్ కాలవ నుంచి నీరు వస్తుంది. ఈ చెరువు కింద దాదాపు 250 ఎకరాలు పొలం సాగు అవుతుంది. ఈ క్రమంలో చెరువులో అధికారుల పర్యవేక్షణ లోపంతో ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు బోరు వేసుకొని చెరువు ను కబ్జా చేస్తున్నారు. చెరువు మొత్తంలో 20 బోర్లు వేసి ఉన్నారు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక బోర్ వేశారు.

ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు



ముద్దం ధనమ్మ తొండలవాయి రైతు

తొండలవాయి ఆరాం చెరువులో అక్రమంగా బోర్లు వేస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆ గ్రామానికి చెందిన రైతు ముద్దం ధనమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ఫిర్యాదు చేశారని తమపై దాడి చేశారని అయినప్పటికీ ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేశారు.

ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలి

నవతెలంగాణ -చింతపల్లి

ప్రతి ఒక్కరు సేవా దృక్పథం కలిగి ఉండాలని మాజీ జెడ్పిటిసి జటావత్ హరినాయక్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, కేతావత్ కిషన్ నాయక్ అన్నారు సోమవారం చింతపల్లి మండలంలోని ప్రశాంతి పురి గ్రామపంచాయతీ తండాలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు సామాజిక సేవను అలవర్చుకోవాలని, అప్పుడే యువత ఎలాంటి తప్పుదారికి వెళ్లకుండా ఉంటారని వారు అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని అప్పుడే మానసిక ఉల్లాసంగా ఉంటారని, అన్నారు.అనంతరం కేతావత్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేతావత్ కిషన్ నాయక్, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గాదరి జంగయ్య ,మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, మాజీ సర్పంచ్ కురుమేటి బజారు, గౌని జంగయ్య గౌడ్, గౌడ సంఘం జిల్లా నాయకులు అనంతల పెద్ద జంగయ్య గౌడ్, అనంతుల మల్లేష్ గౌడ్, ఏకుల జంగయ్య, కిషన్ నాయక్, జగన్ నాయక్, శ్రీను నాయక్ , మాజీ సర్పంచ్ కేతావత్ బంగారు జగన్ నాయక్, శ్రీను నాయక్ నరసింహ, హచ్చ నాయక్, గణేష్ కమిటీ సభ్యులు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గణనాథుని వద్ద ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని మూసి రోడ్డు, వెంకటేశ్వర కాలనీ, పద్మశాలి కాలనీలో ప్రతిష్ఠించిన వినాయకుని విగ్రహాల వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా కమిటీల ప్రతినిధులు ఉన్నారు.

వీరతెలంగాణ సాయుధ పోరాట కేంద్రాల సందర్శనను జయప్రదం చేయండి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని ఈనెల 17న జరుగు సాయుధపోరాటకేంద్రాల సందర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి సోమవారం ఒక ప్రకటనలో కోరారు.పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆనాటి వీరతెలంగాణ రైతాంగసాయుధ పోరాటకేంద్రాల్లో అమరులస్తూపాలను కుటుంబసభ్యులతో కలిసి సందర్శించడం జరుగుతుందని తెలిపారు. మండలపరిధిలోని పహిల్వాన్ పురం,రెడ్లరేపాక, పులిగిల్ల,సుంకిశాల గ్రామాల్లో జరిగే సభల్లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్‌తో పాటు జిల్లా నాయకత్వం పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు, గ్రామశాఖ కార్యదర్శులు,ప్రజా సంఘాల నాయకులు, పార్టీ సభ్యులు పాల్గొనాలని కోరారు.

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కమిటీ సమావేశం

నవతెలంగాణ-అలేరుటౌన్

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా జనరల్ బాడీ సమావేశం మండల కేంద్రంలో సోమవారం సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వేణు హాజరై మాట్లాడారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా శికిలం కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా ధారాభాస్కర్, ఉపాధ్యక్షులుగా ఇక్కిరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా ఇక్కిరి సహదేవ్, కోశాధికారిగా ఎలగందుల సిద్దులు ,కమిటీ సభ్యులుగా మారుజోడు సిద్దేశ్వర్, మాలోతు మోతిలాల్‌లను సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



22,23వ తేదీల్లో..
ఆటో, క్యాబ్,ప్రయివేట్ మోటార్ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర 3వ మహాసభలు

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్

నవతెలంగాణ-భువనగిరి

ఈనెల సెప్టెంబర్ 22, 23వ తేదీలలో కొత్తగూడెంలో జరిగే ఆటో, క్యాబ్,ప్రయివేట్ మోటార్ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు.సోమవారం భువనగిరిలో 3వ రాష్ట్ర మహాసభల జయప్రదం కోసం ముఖ్యనాయకులతో కలిసి కరపత్రాన్ని విడుదల చేశారు. బహిరంగ సభలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఏఐటీయూసీ జాతీయ నాయకుల వీఎస్. బోస్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు, ఆటో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి వెంకటేశం తదితర రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా నుండి డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపగాని రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గనబోయిన వెంకటేష్ (రాణా) సామల భాస్కర్, నాయకులు తారాల ఉపేందర్, నర్సింహ, గుర్రాల శ్రీను, రామకృష్ణ, భూపాల్‌రెడ్డి, తుమ్మల పాండు, వెంకటేష్, శ్రీకాంత్, సాయి, స్వామి, సత్యనారాయణ, శ్రీశైలం, ప్రవీణ్ పాల్గొన్నారు.



పారుపల్లిలో గణేష్ శోభాయాత్ర

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని పారుపల్లి తదితర గ్రామాలలో ఆదివారం రాత్రి గణేశుని శోభాయాత్ర కార్యక్రమాన్ని కురుమ సంఘం, తెలంగాణ యువసేన ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు జూకంటి రాములు, బర్మా శ్రీశైలం, బుర్రి సిద్దిరాజు, ఉపేందర్, మోటే రాజు, బుర్రిశివ, కర్ణాకర,పుప్పాల శ్రీశైలం, పాల్గొన్నారు.

వేడుకల ప్రశాంతంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-మునగాల

గణేష్ నిమజ్జనం వేడుకలను భకత్తులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని మునగాల తహసీల్దారు వలిగొండ ఆంజనేయులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పెద్ద చెరువులో నిర్వహించే నిమజ్జనాన్ని ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ తాగునీటి లో విగ్రహాల ను నిమజ్జనం చేయటం నిషేధమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్, హెల్త్ సిబ్బంది సురేష్ పాల్గొన్నారు.

జిల్లాలో ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

- గణేష్ శోభాయాత్ర ప్రారంభించిన మాజీ మంత్రులు

నవతెలంగాణ-సూర్యాపేట

గణేష్ నిమజ్జనోత్సవాన్ని జిల్లాలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గణేష్ ప్రతిమలను నిమజ్జనం చేస్తూ భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. నవరాత్రి ఉత్సవాలను ఊరు, వాడ సంబరాలు జరుపుకున్న ప్రజలు వినాయకులను తోమ్మిది రోజుల సందర్భంగా చెరువులలో నిమజ్జనం చేశారు. అందంగా అలంకరించిన ప్రత్యేక వాహనాలలో గణనాథుల ప్రతిమలను ప్రతిష్టించి నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా తీసుకెళ్లారు.సోమవారం స్థానిక బొడ్రాయి బజారు వద్ద గల మొదటి విగ్రహానికి మాజీ మంత్రులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, గుంటకండ్ల జగదీష్ రెడ్డి లు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గణేష్ శోభాయాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లాలో తొమ్మిది రోజుల పాటు భక్తుల పూజలు అందుకున్న వినాయకుడి నిమజ్జనం ఘనంగా జరిగింది.ఈ నెలలో షురూ అయిన వినాయక చవితి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పల్లె, పట్టణాలతో పాటు వాడవాడలా దాదాపుగా 400 పైగ గణనాథుడు విగ్రహాలను నెలకొల్పారు. ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై భక్తులను ఉద్దేశించి మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మాట్లాడారు. భారతదేశంలో తెలంగాణ రాష్ట్రానికి గంగా-జమునా-తెహజిబ్ అని గుర్తింపు వుంటే, సూర్యాపేట పట్టణానికి తెలంగాణ రాష్ట్రంలో ఆ పేరు ఉందన్నారు. పట్టణంలోని పలు గణేష్ ఉత్సవ కమిటీల్లో ముస్లిం సోదరులు కూడా భాగమవడం సంతోషించ దగ్గ విషయం అన్నారు. మాజీమంత్రి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట తో తనకు 40 సంవత్సరాల బంధం ఉందన్నారు. అదేవిధంగా జగదీష్ రెడ్డి తో 35 సంవత్సరాల అనుబంధం ఉందని పేర్కొన్నారు. తమ ఇద్దరి గురించి అందరూ అనుకునేవి అన్ని అపోహలు మాత్రమే అన్నారు. అనంతరం అక్కడి నుండి శోభాయాత్ర పోస్ట్ ఆఫీస్ వరకు చేరుకుంది. అక్కడ ముఖ్య అతిథులు, పుర ప్రముఖులు గణనాథుల కు పూజలు నిర్వహించి శోభ యాత్ర కు స్వాగతం పలికారు. పోస్టాఫీసు నుండి మినీ ట్యాంక్ బండ్ వరకు భజన మందిరం వినాయకుని వాహనాన్ని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి స్వయంగా నడిపారు. దారి పొడవునా ప్రజలు జేజేలు పలికారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ క్రేన్ ల ద్వారా విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ పి సన్ ప్రీత్ సింగ్ పర్యవేక్షణలో పట్టణంలో అడుగడుగున సీసీ కెమెరాల నిఘా తో పాటు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పెద్ద చెరువు సమీపంలో డీఎంహెచ్వో కోటాచలం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా వికలాంగుల కోసం ఉచిత మంచినీటి సౌకర్యం, మరోచోట ఉచిత అల్పాహారం తదితర ఏర్పాటు చేశారు. అదేవిధంగా సద్దల చెరువు వద్ద మున్సిపల్ కమిషనర్ ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ శానిటరీ ఇన్స్పెక్టర్ సార గండ్ల శ్రీనివాస్ తో కలిసి పారిశుద్ధ్య నివారణ కార్యక్రమాన్ని సిబ్బందితో చేయించి అసౌకర్యాలను తొలగించారు. ప్రధానంగా ఉదయం నుండి అర్ధరాత్రి వరకు నిమజ్జనం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో మున్సిపాలిటీ వారు చెరువు సమీపం తో పాటు కట్టపై రోడ్డు పొడుగుతున్నా ఇంకా నీటి మధ్యలో కూడా బారి ఫ్లడ్లైట్ల తో పాటు బారికేడ్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రత్యేక బోట్లను గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. శోభ యాత్ర అర్ధరాత్రి వరకు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా కొనసాగుతుండడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.



సూర్యాపేటలో..

రూ.1.20 లక్షల పలికిన వేదాంత భజన మందిరం లడ్డూ

బొడ్రాయి బజార్ శ్రీ వేదాంత భజన మందిరం వద్ద ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుని లడ్డూను భానుపురి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లడ్డూ వేలంపాట కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కేంద్రం బొడ్రాయి బజార్ కు చెందిన కొత్తూరు సందీప్ లక్ష ఇరవై వేల రూపాయలకు లడ్డును వేలం పాటలో దక్కించుకున్నారు. మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, దామోదర్ రెడ్డి చేతుల మీదుగా లడ్డూను ఆయన కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదాంత భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి నకిరేకంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్ మందిర అర్చకులు ధరూరి సింగరాచార్యులు ధరూరి రాఘవాచార్యులు భానుపురి ఉత్సవ సమితి అధ్యక్షుడు రంగరాజు రుక్మారావు, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య,మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేనారెడ్డి, పోతు భాస్కర్,అంజాద్ అలీ,చకిలం రాజేశ్వరరావు, కక్కిరెని శ్రీనివాస్, బి.ఆర్.యస్ నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్,మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్,ఉప్పల ఆనంద్,మద్ది శ్రీనివాస్ యాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, కౌన్సిలర్లు భానుపురి ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్భాటాలు లేకుండా నిమజ్జనాలు

మునగాల: పోలీసులు ఆంక్షలతో గ్రామాల్లో అంగు ఆర్భాటాలు లేకుండా గణే ష్ నిమజ్జనాలు కొనసాగుతున్నా యి.అన్ని గ్రామాల ప్రజలు స్థాని కంగా వుండే చెర్వుల్లోనే నిమజ్జ కార్యక్రమాలు నిర్వహించుకోవా లని పోలీసులు ఆదేశాలు జారీ చేసింది.నాలుగురోజుల కిందే పోలీసులు నాగార్జు సాగర్ ఎడమ కాల్వ లోనూ,శ్రీరా మ్ సాగర్ కెనాల్ లో విగ్రహాలను వేయారాదని హెచ్చ రించారు.సోమవారం నిమజ్జనం రోజున మునగాల సమీపంలో సాగర్ ప్రధాన రెగ్యులేటర్ వద్ద కాల్వ లో వినాయకుని నిమజ్జనం నిషేధమని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. గతంలో సుదూర ప్రాంతాల నుండి కూడా వందలాది మంది భక్తులు సాగర్ కాల్వలో నిమజ్జనం చేసేందుకు వచ్చేవారు.ఈ ఏడాది మాత్రం సా గర్ ఎడమ కాల్వ వద్ద భక్తుల స్దానంలో పోలీసులు కన్పిస్తున్నారు. ప్రతి ఏడు నిమజ్జనం రోజున కెనా ల్ వద్ద భక్తుల సందడి తో కళకళ లాడుతుండేది. మునగాల మండలంలో మొత్తం 130 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు.సోమవారం 70విగ్రహాలునిమజ్జనం అయినట్లు ఎస్ఐ. బి.ప్రవీణ్‌కుమార్ తెలి పారు.బుధవారం రోజున నిమజ్జ నాలు పూర్తి అవుతాయని తెలి పారు.

చిలుకూరు: అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదానం అని సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య ముసుకుల వీరారెడ్డి సాయిలి నవీన్ అన్నారు. సోమవారం మండలంలోని బేతవోలు గ్రామంలో గణేష్ యూత్ ఏ ఎస్ ఎం యూత్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా యూత్ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విశేషం అన్నారు అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నారు వెయ్యి మందికి అన్నదానం నిర్వహించడం గణేశుడు యొక్క ఆశీస్సుల వలన జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ కమిటీ సభ్యులు అంబటి గోపి కాపర బోయిన వంశీ కందరబోయిన రాజేష్ ఏ ఎస్ ఎం యూత్ సభ్యులు మండవ వీరబాబు మోడీ గురుస్వామి అమర గాని రాజేష్ గ్రామ పెద్దలు మిగిలిన సభ్యులు పాల్గొన్నారు

తుంగతుర్తి: మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో సోమవారం గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు.గత తొమ్మిది రోజుల నుండి భక్తుల నుండి విశేష పూజలు అందుకున్న గణనాథుడుని భక్తులు విశేష పూజల అనంతరం అందంగా ముస్తాబు చేశారు. అంతకుముందు వినాయక మండపంలో భక్తులు లడ్డూను వేలంపాట వేశారు. మహిళలు కోలాట నృత్యాలు చేస్తూ పలువురిని ఆకట్టుకున్నారు. మండల పరిధిలోని తుంగతుర్తి వెంపటి తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల మండపాల వద్దకు స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్క వినాయక మండపం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి చెరువుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా చర్యలు చేపట్టారు .అంతేగాక సమీప చెరువుల్లో లైటింగ్ సౌకర్యం కూడా పోలీసులు కల్పించడం పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు..

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం ఎక్స్ రోడ్ నందు ప్రతిష్టించబడి నవరాత్రుల పూజలు పసందైన పలహారాలు ఆరగించిన ఘననాదుడు భక్తులకు ఆశీర్వచనం అందచేసి తిరిగి కైలాసాగిరి బాట పట్టాడు.మండల వ్యాప్తంగా దాదాపు 22 గణేశుని విగ్రహాల నిమజ్జనం కన్నుల పండుగగా జరిగింది. ఎస్ఐ సురేష్ ఆదేశాల మేరకు పోలీసులు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

డీజేని సీజ్ చేసిన పోలీసులు

ఆత్మకూరుఎస్: మండలంలోని రామోజితండా గ్రామంలో గణేష్ నవరాత్రి ఊరేగింపులో భాగంగా తానంచెర్ల గ్రామం మర్రిపెడ మండలం నుండి పెద్ద లౌడ్ స్పీకర్స్ డిజె టాటా ఏసి వాహనంలో తీసుకవచ్చి ఎటువంటి అనుమతులు లేకుండా రామోజి తండాలో పెట్టి పెద్ద శబ్దాలు చేస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగించుందుకు గాను డీజె సీజ్ చేసీ డీజే ఓనర్ భూక్య నరేష్‌పై కేసు నమోదు చేశామని ఎస్ఐ సైదులు తెలిపారు.

నూతనకల్: మండల పరిధిలోని వెంకీపెళ్లి గ్రామ యువతకు డీజే సౌండ్ బాక్స్‌లు డప్పులను తన సొంత ఖర్చులతో అందజేసినట్లు మాజీ ఉపసర్పంచ్ సైరెడ్డి సుధీర్ రెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పండుగలు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలని సమయ అనుసారం గణేష్ నవరాత్రి ఉత్సవాలకు కనకదుర్గమ్మ తల్లి ఉత్సవాలకు బతకమ్మ పండగల వంటి పండగలకు సౌండ్ బాక్సను డబ్బులను యువత సద్వినియోగం చేసుకొని సంబరాలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్వాయి నాగరాజు, గ్రామ యూత్ అధ్యక్షులు పాల్వాయి కార్తీక్, పరుశరాములు గణేష్ రాకేష్ అజయ్ పాల్గొన్నారు.

మద్దిరాల: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో గణేష్ నిమజ్జనం శోభాయమానంగా జరిగింది. భక్తులు, యువజన సంఘాలు మహిళలు, పెద్ద ఎత్తున నిమజ్జన యాత్రలో పాల్గొని వివిధ గ్రామాల్లోని చెరువులలో వినాయకుణ్ణి నిమజ్జనం చేశారు.ఎస్సై వీరన్న ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఘనంగా వినాయకుని నిమజ్జనం ,నవ తెలంగాణ నూతనకల్ ,,మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో వినాయకుని నిమజ్జనం సోమవారం ఘనంగా నిర్వహించారు కోలాటాలు చిరుతపచనలతో ఆటపాటలతో ఆనందంగా ప్రదర్శనగా తీసుకువెళ్లి గ్రామ పరిసరాల ప్రాంతంలో ఉన్న చెరువులో ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాన్ని చేశారు ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.